
నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
ఆదివారం
9-6-2024
పేజీలు 6

## నేడు సత్తమ్మతల్లి పండుగ



- ఏడు గ్రామాల పొలిమేర దేవతగా ఖ్యాతి
- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు

2 లో

# అధ్యక్షా..అమాత్యులెవరు?

## ఉమ్మడి ఉత్తరాంధ్రా జిల్లాల్లో మంత్రి పదవులెవరికో!











మల్లవరపు శ్రీనివాసరావు
(ఉత్తరాంధ్ర బ్యూరో)

ఎన్నికల తంతు ముగిసిం ది. ఏపీ ఫలితాల్లో కూటమి పార్టీలు విజయదుందు భి మోగించాయి. లెక్కకు మించి ఎవరూ ఊహించనంతగా బీజేపీ, జనసేన, టీడీపీ పార్టీల నేతలు అందలమెక్కారు. అధికార వైసీపీ తోకముడిచింది. ఇప్పుడందరి మదిలోనూ ఉత్తరాంధ్ర జిల్లాలో ఎవరెవరికి మంత్రి పదవులొచ్చే అవకాశం ఉందా అని. కేంద్ర పదవులకు ఎలాగూ ఇప్పటికే పేర్లు వెళ్లిపోయాయి. ఈ నెల 12న ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం అనంతరం శ్రీకాకుళం, విజయనగ రం, విశాఖ ఉమ్మడి జిల్లాల్లో మైనార్టీలు, బాగా ఓట్లు దక్కించుకున్నవారు, సీనియర్లు, మనకు కావాల్సిన వాళ్లూ అంటూ ఇప్పటికే జాబితా సిద్ధమైనట్టు తెలిసింది. ఏది ఏమైనా ఎవరు మంత్రయినా వెనుకబడిన జిల్లాలుగా మనకు కావాల్సింది ఈ ప్రాం త అభివృద్ధేదనని జనం కోరుకుంటున్నారు. అయితే ఏపీ వ్యాప్తంగా అన్ని లెక్కలూ బేరీజు వేసుకుని, మిత్రపక్షాలతో కలుపుకొని టీడీపీ అధినేత చంద్ర బాబు కుర్చీలు కేటాయించే అవకాశాలున్నాయి.

**సిక్కోలు సిత్రాలు సూద్దాం**

ఈ జిల్లాలో వైసీపీ అభ్యర్థుల్ని మట్టి కరిపించి ఎంపీ సీటుతో పాటు అన్ని అసెంబ్లీ స్థానాల్నీ కూటమి పార్టీలే చేజిక్కించు కున్నాయి. ఓటర్లు బీజే పీ, జనసేన, టీడీపీ నే తలకే అంద ల మెక్కిం చాయి. సీనియర్ల జాబితాలో అచ్చెన్నాయుడు క్యూలో ఉండగా, స్వాతంత్ర్య సమరయోధుడి ఖా తా లో శిరీషకు మంత్రి ద ేక్క అవకా శాలు కనిపిస్తున్నాయి. సీదిరి అప్పలరాజు వంటి వైద్యుల్ని పాతాళానికి తొక్కేసిన శిరీషకు మహిళా కోటాలో కూడా మంత్రి పదవి దక్కే ఛాన్స్ ఉంది. అదే విధంగా స్పీకర్ తమ్మినేనిని మట్టి కరిపించిన కూన రవికుమార్ కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారంటున్నారు.

**రాజుల జిల్లాలో సీటెవరికి?**

విజయనగరంలో జిల్లాలో చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకట్రావుకు సీనియర్ల జాబితాలో మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే కోలగట్ల వీరభద్ర రావు లాంటి వ్యక్తిని పక్కకు నెట్టేసి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గా లకంటే అత్యధిక మెజార్టీ సాధించిన అదితి గజపతిరాజు (కేంద్రమాజీ మంత్రి అశోక్ గజపతిరాజు తనయ)కు కూడా మహిళా కోటా ఈ సారి మంత్రి పదవి దక్కే అవకాశముందంటున్నారు. అదే విధంగా ఎస్సీ సామాజిక వర్గంలో రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీ, ఎస్టీతో పాటు మహిళా కోటాలో గుమ్మడి సంధ్యారాణి, రాజుల కోటాలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారంటున్నారు. మిత్రపక్షంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే కూడా క్యూలో ఉన్నారంటున్నారు.

**ఉమ్మడి విశాఖలో చాంతాడంత**

ఉమ్మడి విశాఖ జిల్లాలో సీనియర్లతో పాటు కూటమి పార్టీల నేతలు మంత్రి పదవుల జాబితాలో చాంతాడంత క్యూలో ఉన్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు ఈ సారి మంత్రి పదవి గ్యారెంటీ అని, ఆయనకు దక్కకపోతే ఎమ్మెల్సీ చేసి దాడి వీరభద్రరావును ఏకంగా కేబినెట్ మంత్రి పదవిలో కూర్చోబెడతారని చెబుతున్నారు. అదే విధంగా ఎస్సీ, మహిళా కోటాలో పాయకరావు ఎమ్మెల్యే అనిత, జనసేన తరపున పోటీ చేసి కన్నబాబురాజు లాంటి వాళ్లను ఓడిరచిన ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ (జనసేనాని పవన్ కల్యాణ్ స్నేహితుడు సతీష్‌కు సోదరుడు), సీనియర్ల కోటాలో చింతకాయల అయ్యన్న పాత్రుడు, మాజీ మంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పేర్లు వినిపిస్తున్నాయి. అదే విధంగా విభజన విశాఖ జిల్లాలో భీమిలి ఎమ్మెల్యే, సీనియర్ మంత్రి గంటా శ్రీనివాసరావుకు కూడా ఈ సారి మంత్రి పదవి దక్కే అవకాశముందంటున్నారు. అయితే వీళ్లలో ఎవరికి కోత పడినా..తర్వాత వచ్చే ఇతర పదవుల్లో వీరిని కూర్చోబెట్టే ఛాన్స్ ఉంది. ఇదంతా తేలాలంటే మరికొన్నాళ్లు వేచి చూడాల్సిందే.

## దారపాలెం వద్ద రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి



**ఆరిలోవ, జూన్ 8, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13 వ వార్డు,దారపాలెం బి ఆర్ టి ఎస్ రోడ్ లో శనివారం సాయంత్రం ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనన ఘటనలో ఒకరు మృతి చెందారు. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మారికవలసకు చెందిన పొట్టూరి కిషోర్ (42) అనే వ్యక్తి ప్రతిరోజు షాపులకి వెళ్లి కావలసిన సామాగ్రిని సరఫరా చేస్తూ జీవనం సాగించేవాడు రోజువా రీలాగే శనివారం షాపులకి వెళ్తున్న కిషోర్ ధారపా లెం బి ఆర్ టి ఎస్ ఎమర్జెన్సీ రోడ్లో ఎదురుగా మరో బైక్ ఢీకొనడంతో తలకు బలమైన గాయం అయింది దీంతో కిషోర్ అక్కడిక క్కడికే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ ఆస్పత్రికి తరలించారు ప్రమాదంలో మరో యువకుడు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు ఈ కేసు సిఐ గోవిందరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## ఎంపీటీసీపై హత్యాయత్నం



**పలాస/మందస, జూన్ 8, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం పలాస మండలం, లక్ష్మీపురం ఎంపీటీసీ (వైసీపీ) గోందు మోహన్, ఆయన భార్య, మరియు ఆయన మేనల్లుడు డొంకాన సురేష్ పై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హత్యాయత్నం చేశారు, ఇంటికి వెళ్లి ముగ్గురిపై మారణాయుధాలతో దాడి చేశారు. బాధితులు ప్రస్తుతం పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, వైసీపీ నాయకులుతో కలిసి ఆసుపత్రికి చేరుకొని బాధితులను పరామర్శించారు. ఇలాంటి భౌతిక దాడులు సరైన పద్ధతి కాదని, వీటికి స్వస్తి పలకాలనీ, మేము ఓడిపోయి ఉండొచ్చు కానీ బలహీనలము కామని, మీకు అధికారం ఇచ్చింది దాడులు చేయడానికి కాదని మాజీ మంత్రి అన్నారు.

# పోలీసులు దిగొచ్చారు

-ఏడాది తర్వాత ట్యెకూన్ కూడలికి మోక్షం -ఎంవీవీ నిర్మాణాలెదురుగా డివైడర్ల తొలగింపు
-ఫలించిన ఎమ్మెల్యేలు వంశీ, వెలగపూడి చొరవ





2 లో

## రామోజీరావుకు అశ్రునివాళి



**భీమునిపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. ఎం.వి.పి.కాలనీలోని తన నివాసంలో శనివారం రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. రామోజీరావు భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఈ సందర్భంగా గంటా అన్నారు. పత్రిక భాష స్థానంలో సామాన్యుడికి అర్థమయ్యే వాడుక భాషలో వార్తలను అందించి అందరికీ చెరువయ్యారని తెలిపారు. రామోజీరావు మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్జి కోరాడ రాజబాబు, కొయ్య ప్రసాదరెడ్డి, గంటా నూకరాజు, 98 వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి పట్ల ఎంఎల్ఏ కోండ్రు



**రేగిడి, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీ రావు మృతి పట్ల రాజాం ఎంఎల్ఏ కోండ్రు మురళీమోహన్ సంతాపం వ్యక్తం చేశారు. రామోజీ రావు ఒక సామాన్య కుటుంబంలో పుట్టి స్వయం కృషితో ఎన్నో సంస్థలకు అధిపతిగా ఎదిగి వేలాదిమందికి ఉపాధి కల్పించారన్నారు. అభ్యుదయ సంపాదకుడిగా మీడియా రంగంలో అడుగులు వేస్తూ తెలుగు పత్రికా రంగంలో నీవు శకానికి నాంది పలికి , సాంకేతిక పురోగతికి అద్దం పట్టే వినూత్న అంశాలతో విభిన్న కథనాలతో ప్రజా చైతన్యం నింపే రామోజీరావు జీవితం నేటి యువతరం ఆదర్శం గా తీసుకోవాలన్నారు.అమ్మ భాషలోని కమ్మదనాన్ని చాటిచెప్పే మాతృభాష పరిరక్షణకు కృషి చెయ్యడం రామోజీ రావు చేసిన అద్భుత కృషి అన్నారు.

## ఈనాడు రామోజీరావు మరణానికి సంతాపం



**కురుపాం,జూన్ 8, మేజర్‌న్యూస్:** కురుపాం మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్లో అక్షర యోధుడు. మీడియా మొఘల్ ఈనాడు రామోజీరావు మరణానికి సంతాపం వ్యక్తం చేస్తూ పెద్దలు రామోజీ రావు గారి స్ఫూర్తిదాయకమైనటువంటి ఒక నాలుగు వాక్యాలను జర్నలిస్టులు టిడిపి నాయకులు చెప్పావు అనంతరం నివాళులు అర్పించి కాసేపు మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, తెలుగు దేశం పార్టీ ,జనసేన నాయకులు అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు



**మెలియాపుట్టి, జూన్ 8, మేజర్‌న్యూస్:** తెలుగు భాష కృషీవలుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు మాజీ ఎంపీపీ సలాన మోహన రావు అన్నారు. శనివారం మెలియాపుట్టి టిడిపి కార్యాలయం లో రామోజీరావు మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు రామోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి 2 నిమిషాలు మౌనం పాటించారు. వారు మాట్లాడుతూ పత్రికారంగంతో పాటు ఆర.

## అస్తమించిన అక్షర సూరీడు రామోజీ



**పాతపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** రామోజీరావు మృతికి సంతాపాన్ని తెలియజేసిన పాతపట్నం నియోజకవర్గం ఐదు మండలాల తెలుగుదేశం, జనసేన,బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పత్రికా రంగంలో ఎనలేని కృషి చేసి తెలుగు పత్రికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకస్థానాన్ని సాధించుకున్న నిత్య కృషివలుడు ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు ఎందరికో మార్గదర్శకులు శ్రమే తన ఆయుధంగా మలుచుకొని ఒక్కో మెట్టు ఎక్కుతూ ఎంతో ఎత్తుకు ఎదిగి ఎన్నో రంగాలల్లో ఆయన తనదైన ముద్ర వేసుకున్నారని ఎందరికో మార్గదర్శకులైన రామోజీరావు మనమధ్య లేరన్న వాస్తవం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అదేశానుసారం నియోజకవర్గనికి చెందిన ఐదు మండలాల తెలుగుదేశం, జనసేన,బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు, కుటుంభ సభ్యులు మరియు అభిమానులు కార్యకర్తలు ఆయన మృతికి సోకతప్త హృదయంతో నివాళులు అర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

## వ్యాపార సముదాయం లో రామోజీ కి నివాళి



**కొత్తూరు, జూన్ 8, మేజర్‌న్యూస్:** స్థానిక గోగుల కాంప్లెక్స్ వ్యాపార సముదాయంలో ఈనాడు సంస్థల అధినేత సిహెచ్ రామోజీరావు మృతి సందర్భంగా కొత్తూరు గోగుల కాంప్లెక్స్ వ్యాపార సముదాయంలో పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఈనాడు పత్రిక స్థాపించి గ్రామీణ ప్రాంతాల సమస్యల ను గత ఐదు దశాబ్దాలు గా ప్రజలు పక్షాన పోరాడని సభ లో పాల్గొన్న ప్రముఖులు పేర్కొన్నారు. రామోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు శెట్టి భానోజీరావు, దేశం నేతలు పెద్దిన కులాశేఖరాల్వార్ , పెద్దిన అమర్నాద్, యసిస్వి, ఆర్ యస్ యస్ నేత పాగిరి రవి, కురిగాం మెడికల్ ఆఫీసర్ పి ప్రసన్న, గవర ఉమాపతి, పప్పల నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ కోట దుడ్డు గుండం చెరువు ఆక్రమిస్తే చర్యలు తహసీల్దర్



**లక్కవరపుకోట, జూన్ 8, మేజర్‌న్యూస్:** మండలం లోని ఎల్ కోట గ్రామం లోని ఎల్ కోట రెవిన్యూలో గల దుడ్డు గుండం చెరువును ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్పవని ఎల్ కోట తహసీల్దార్ ప్రసాదరావు హెచ్చరించారు దుడ్డు గుండం ఆక్రమణ వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆర్ ఐ సన్యాసిరావు వి ఆర్ ఓ గణేష్ లు శనివారం హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేసారు సర్వే నెంబర్ 283 దుడ్డు గుండం చెరువును ఆక్రమిస్తే చర్యలు అని హెచ్చరిక బోర్డు పెట్టారు ఇక్కడ ఆక్రమణ పై గత కొంతకాలంగా పిర్యాదులు అందు తుండడం అధికారులు చర్యలకు ఉపక్రమించారు.

## బేబీ నాయన తెంటులక్ష్మునాయుడులకు సన్మానం



**బాడంగి, జూన్ 8, మేజర్‌న్యూస్:** తెంటు లక్ష్మునాయుడు గెస్ట్ హౌస్ లో సార్వత్రిక ఎన్నికలలో గెలిచిన శాసన సభ్యులు బేబీ నాయన మరియు మాజీ శాసన సభ్యులు తెంటు లక్ష్మునాయుడు లను శనివారం ఎరుకుల పాకలు గ్రామ పెద్దలతో కలిసి గజరాయున వలస ఎంపిటిసి పాలవలస గౌరుబారీ మందుగుండు సామాగ్రి తో స్వాగతించి శాలువాలుతో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా పాలవలస గౌరు మాట్లాడుతూ గత ప్రభుత్వం హాయాంలో కొంత మంది వైసీపీ నాయకులు గూండా రాజకీయాలు చేస్తూ నన్ను మా గ్రామ ప్రజలను ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేసారని మా గ్రామ ప్రజల జీవనోపాధి మీద వైసీపీ నాయకులు కక్ష కట్టి మేమంతా ఊరు వదిలి వెళ్లిపోయేలా చేసారని ఆ సందర్భం లో బేబీ నాయన లక్ష్మునాయుడు లు మా గ్రామం వచ్చి మాకు దైర్యం చెప్పి మాకు అండగా నిలబడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఇపుడు మన టీడీపీ ప్రభుత్వం వచ్చినందుకు మా కష్టాలు తొలగిపోతాయని మా గ్రామంలో ఇకనుంచి సంతోషంగా జీవిస్తామని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవి బాబు, లక్ష్మీపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ పాలవలస పార్వతి మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ కార్యదర్శి ఎల్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల బజారుకు తీరని స్థల సమస్య
## పాత జాతీయ రహదారి పైనే



**పూసపాటిరేగ, జూన్ 8, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పూసపాటి రేగలో రైతు బజార్ సమస్య కలగానే మారడంతో కూరగాయలను అమ్ముకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. పూసపాటిరేగ పరిసర గ్రామాల్లో అత్యధిక మంది రైతులు పలు రకాల కూరగాయలను సాగు చేస్తూ ఉంటారు. సాగు చేసిన కూరగాయల ఉత్పత్తులను మండల కేంద్రమైన పూసపాటిరేగకు తీసుకువచ్చి అమ్మకాలు చేపడుతూ ఉంటారు. అయితే పండిన కూరగాయలను అమ్ముకునేందుకు పూసపాటిరేగలో సరైన స్థలం లేకపోవడంతో జాతీయ రహదారిన ఆనుకొని పాత జాతీయ రహదారిలో అమ్మకాలు చేపడుతుంటారు. ఆస్థానం కూడా ఇరుకుగా ఉండడంతో రైతులు అమ్మకాలు చేపట్టేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. తెచ్చిన కూరగాయలను అమ్ముకునేందుకు సరైన స్థలం లేకపోవడంతో రైతుల తెచ్చిన పంట ఉత్పత్తులను తప్పనిసరి పరిస్థితుల్లో దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో రైతు బజార్ ఏర్పాటు చేసి ఉంటే పరిస్థితి ఉండేది కాదని, గిట్టుబాటు ధరలు వచ్చి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో గతంలో రైతు బజారుకు స్థల పరిశీలన చేసినప్పటికీ తాసిల్దార్ కార్యాలయంలో దస్త్రాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండడంతో రైతు బజార్ సమస్య కలగానే మారిపోయింది. అధికారులు ఇప్పటికైనా స్పందించి రైతు బజార్ ఏర్పాటుకు చర్యలు తీసుకొని రైతుల పండించే ఊరగాయల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని పలు రైతులు కోరుతున్నారు.

## కొత్తూరు లో అక్షర యోధుడుకి అశ్రునివాళి



**కొత్తూరు, జూన్ 8, మేజర్‌న్యూస్:** అక్షర యోధుడు ఈనాడు గ్రూప్ సంస్థల యజమాని సి హెచ్ రామోజీ రావు మృతి పట్ల కొత్తూరు దేశం నేతలు మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వర ప్రసాద రావు, సీనియర్ దేశంపార్టీ రాజకీయ నేత ఆగతముడి బైరాగినాయుడు, ఆధ్వర్యంలో స్థానిక దేశం పార్టీ కార్యాలయంలో అశ్రు నివాళి అర్పించారు.రామోజీ రావు చిత్ర పటానికి పూలామాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.తెలుగు పత్రికా రంగాన్ని సామాన్యులు వద్దకు చేర్చి రాజకీయంగా ప్రజలను చైతన్య వంతులు చేసిన ఘనత రామోజీరావు దేనని వారు అన్నారు.తెలుగు భాషా ఔన్యత్యాన్ని తన పత్రిక ద్వారా తెలియ జేసిన మహెూన్నత వ్యక్తి రామోజీ రావేనని అన్నారు.తన ప్రతిభా పాఠవాలకు విశ్వావిద్యాలయాలు గౌరవ డాక్టరేట్ లు ప్రధానం చేసి సత్కరించాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పత్రిక అంటే ఏమిటి, గ్రామీణ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెలియ జేసింది రామోజీరావేనని అన్నారు. కార్యక్రమం లో మండల పార్టీమాజీ అధ్యక్షులు ఎద్దు దాసునాయుడు, మాతల గాంధీ, భామిని రాజు, వెంకటరమణ, పడాల వెంకటకృష్ణ, రిగేటి కన్నయ్య స్వామి,సీపాన విక్రమ్ , మెట్టూరు బిట్ 3 సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు, ముగితి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల్లో దోమలు లేకుండా జాగ్రత్త పడండి
## వైద్యాధికారిణి సురేఖ



**రావికమతం, జూన్ 8, మేజర్‌న్యూస్ :** ఇంటి పరిసరాల్లో దోమలు లేకుండా పరిశుభ్రత పాటించాలని కొత్తకోట ప్రాథమిక వైద్యాధికారిణిలు డాక్టర్ సురేఖ, డాక్టర్ రజిని లు కోరారు. మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా డాక్టర్ సురేఖ మాట్లాడుతూ ఇంటి చుట్టూ చెత్త, నిలిచి పోయిన వాడుకనీరు ఉపయోగించిన టైర్లు, తాగి పారవేసిన కొబ్బరి బొండాలు లో దోమలు ఎక్కువగా జీవిస్తాయన్నారు. దోమలు కుట్టడం వలన మలేరియా, ఫైలేరియా డెంగ్యూ, వ్యాధులకు ప్రజలు గురవుతారన్నారు. ఈ కారణంగా దోమలు ఇంటి పరిసరాల్లో చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం, దోమతెరలు ఉపయోగించడం వలన , దోమ కాటు నుంచి రక్షణ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పాతాళ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎల్సి చర్చ్ నిధులతో
## తాగునీటి చేతి బోరు ఏర్పాటు



**బుచ్చయ్య పేట, జూన్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో కొండ పాలెం గ్రామంలో తాగునీటి చేతి బోరు శనివారం ఏర్పాటు చేశారు. ఈ బోరు స్థానిక సర్పంచ్ ముచ్చకర్ల తాతీలు కోరిక మేరకు సి ఎల్ సి చర్చ్ మహంతి నిధులు మంజూరు చేశారు. ఈ బోరు రిగ్గింగ్ ను పి.భీమవరం ఎంపీటీసీ, మండలం ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు దేవర అప్పారావు చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు దిగొచ్చారు

**విశాఖపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఇన్నాళ్లూ మాకు సంబంధం లేదంటే..మాకు సంబంధం లేదంటూ తప్పించుకొచ్చిన పోలీసులు, జీవీఎంసీ అధికారులు దిగొచ్చారు. జనాలకు ఏడాదికిపైగా నరకం చూపించిన టైకూన్ కూడలికి మోక్షం కలిగింది. వాస్తు పేరిట ఎంపీ ఎంవీవీ నిర్మాణాలకు ఎదురుగా మూసేసిన రహదారిని తెరిపించేందుకు విశాఖ పోలీసులు శనివారం రాత్రి డివైడర్లను తొలగించారు. దక్షిణ, తూర్పు ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, వెలగపూడి సూచనల మేరకు విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ కసరత్తు చేసిన మీదట వాహనదారులకు ఇబ్బందుల్లేకుండా చేయగలిగారు. తక్షణమే కూడలిలోని స్టాపర్లను తొలగించాలంటూ ఎమ్మెల్యేలు వంశీ, వెలగపూడి శనివారం సీపీని కోరిన విషయం తెలిసిందే. ఈ మేరకు టైకూన్ సెంటర్ వద్ద స్టాపర్లను తొలగించేందుకు పోలీసులు నిర్ణయం తీసుకున్నారు. ప్రజల ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే స్పందించిన సీపీ రవిశంకర్ నిర్ణయంపై ఆయా ఎమ్మెల్యేలతో సహా నగర ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు సత్తమ్మతల్లి పండుగ

**సింహాచలం, జూన్ 8, మేజర్‌న్యూస్:** సింహాద్రినాథుడు సోదరి, ఏడు గ్రామాల ప్రజల పొలిమేర దేవతగా విరాజిల్లుతున్న శ్రీ సత్తమ్మతల్లి (మరిడిమాంబ) అమ్మవారి పండుగను ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించనున్నా రు. ప్రతీ రెండేళ్లకు నిర్వహించే ఈ పండుగను పలు గ్రామాల ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఆరోజు తెల్లవారు జామున సుప్రభాత సేవతో అమ్మవారిని మేల్కొలిపి ఆరాధన గావించ నున్నారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తా రు. ఇక మధ్యాహ్నం అడవివరం నుంచి గ్రామస్తులంతా అమ్మవారి ప్రతిమను భారీ ఊరేగింపు నడుమ ఇక్కడ ఆలయం వద్దకు తీసుకువస్తారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని పసుపు, కుంకమలు సమర్పించ నున్నారు. ఈ నేపథ్యంలోనే భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ అభివృద్ధి కమిటీ చేపట్టింది. కమిటీ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షులు పి.వెంకటరావు, ఉపాధ్యక్షులు గంట్ల కనకరాజు, సంయుక్త కార్యదర్శి బలిరెడ్డి శ్రీనివాసరావులు ఆద్వర్యంలో అమ్మవారి ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. ఆ రోజు ప్రత్యేక అలంకరణలు గావించనున్నారు. వివిధ రకాల పుష్పాలుతో అమ్మవారిని శోభాయమానంగా తీర్చిదిద్దనున్నారు. ప్రధాన ఆలయానికి విద్యుత్ దీపాలంకరణ చేశారు. భక్తులకు రోజంతా ప్రసాద వితరణ జరిపించనున్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో భక్తులకు మజ్జిగ, మంచీనిరు, ఇతర ఏర్పాట్లు చేస్తున్నారు. కావున భక్తులందరూ పొలిమేర దేవతను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది.

## కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ రాకేష్ రెడ్డిని
# పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి



**విశాఖపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పోచారం రాకేష్ రెడ్డి విధి విధానాలు హద్దులు దాటుతున్నాయని ఆయన్ను తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఏ పి సి సి ప్రధాన కార్యదర్శి అంబటి కృష్ణ డిమాండ్ చేశారు.ఉత్తరాంధ్ర కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం దొండపర్తీ లో గల సింకా గ్రాండ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిష్టానం ఏఐసీసీ మాణిక్యం ఠాగూర్ మరియు ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ని దూషించే మాట్లాడే తీరే బాగులేదని మాట్లాడే ముందు ఎవరు పద్ధతులు ఎలా ఉంటాయి ఎవరి నైతికత ఎలా వుంటుందో ఆలోచించి మాట్లాడాలని అన్నారు .కంచే చేను మేస్తే ఎలా అని ప్రశ్నించారు. రాకేష్ రెడ్డి ఉత్తరాంధ్ర ఇన్చార్జిగా అడుగుపెట్టిన దగ్గర నుంచి విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి ఇక్కడున్న క్యాడర్ వారిని రకరకాలుగా హింసించి వారిని కోరని కోర్కెలు లేవనీ, అంతేకాకుండా కొంతమంది డిసిసిల్ని చేతిలో పెట్టుకొని వారు ఆడిందే ఆటగా పాడిందే పాటగా ఆటకాయతనంతో తెలిసి తెలియని పనులు చేసుకుంటూ విశాఖపట్నం సిటీ కార్యాలయం రీ మోడలింగ్ చేయాలన్న నెపంతో అందరి దగ్గర లక్షలు వసూలు చేసి, అలాగే ట్యాక్సులు కట్టాలని కొందరి దగ్గర లక్షలు వసూలు చేసి తన సొంత జేబులో నింపుకొన్నారని అన్నారు. పెద్దఎత్తున ఆస్తులు కూడబెట్టుకున్న వ్యక్తి రాకేష్ రెడ్డి అని ఆయన అన్నారు. మాజీ ప్రధాన కార్యదర్శి జమ్ము ఆదినారాయణ మాట్లాడుతూ ఇంచార్జ్ రాకేష్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు విచిత్రంగా ఉన్నాయని అంతా అతని కను సనల్లోనే జరిగిందనీ,అంతేకాకుండా నాకేమీ తెలియదు అన్నట్లు మాట్లాడడం చా లా విడ్డూరంగా ఉందన్నారు. ఇటీవల 2024 ఎన్నికలలో కొంతమంది డిసిసిలు, రాకేష్ రెడ్డి హయాంలో వారం రోజుల కిందట పార్టీలో అడుగుపెట్టిన అందరికీ డబ్బుకు మాట్లాడుకుని ఎమ్మెల్యే,ఎంపీ టికెట్లు జారీ చేసి నాకేమీ తెలియదనడం చాలా విచిత్రంగా మాట్లాడుతున్నారన్నారు. అడ్వాన్సులుగా తీసుకొని మరి కొంత అమౌంట్ వచ్చిన ఫండ్ లో నుంచి కొంత ఇవ్వాలని ఒప్పందాలు పెట్టుకుని అధిష్టానం నుంచి ఫండ్ రాకపోగా దానిని జీర్ణించుకోలేక అనుకున్న మిగిలిన డబ్బులు రాలేదని రాకేష్ రెడ్డి రంకెలు వేస్తున్న రనటం లో తేటతెల్లమవుతుం దన్నారు. ఇప్పుడైనా అధిష్టానం కళ్ళు తెరిచి ఎథిక్స్ విలువలతో కూడినటువంటి ఆర్థిక స్థితిగతులను చూసి సీనియార్టీని కలబోసి పార్టీ పట్ల అంకితభావం కలిగిన వ్యక్తులను వెతికి సరైన వ్యక్తులకు రాష్ట్రంలో అధికారాలు ఇచ్చి 2029 నాటికైనా పార్టీ బలోపేతానికై నిరంతరం శ్రమించే వ్యక్తులను గుర్తించి వారికి తగు ప్రాధాన్యత ఇచ్చి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలోఉత్తరాంధ్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాలి సింక,ఉమ్మిడి భాస్కర రావు,తెడ్డు రాంబాబు, అంబటి కృష్ణ,టీ మధు సుదనారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర యోధుడు రామోజీకి నివాళి



**సారవకోట, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఈనాడు సంస్థల అధినేత, అక్షరయోధుడు, రామోజీ సంస్థల అధినేత చేకూరి రామోజీ రావు ఆకాల మరణా నికి చింతిస్తూ సారవకోట మండలం టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ గుమ్మపాడులో రామోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, పార్దిస్తూ నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కత్తిరి ఈశ్వరరావు, కత్తిరి నవీన్, లంక రామారావు, కరజాన ప్రకాష్, బీసింగి పాపారావు పాల్గొన్నారు.

## రామోజీ మరణం తీరనిలోటు
### : ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఈనాడు గ్రూప్స్ అధినేత, పద్మ విభూషణ్ చెరుకూరి రామోజీరావు మరణవార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. రామోజీరావు మరణం పట్ల అయన స్పందిస్తూ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కింది స్థాయి నుంచి ఉన్నత శిఖరాలను అధిరోహించిన రామోజీరావు జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. విలువలతో కూడిన జర్నలిజంతో తెలుగుజాతి గౌరవాన్ని చాటిచెప్పిన వ్యక్తుల్లో రామోజీరావు ఒకరని శంకర్ పేర్కొన్నారు. మీడియా, సినీ రంగాల్లో అయన లేని లోటు ఎవరు పూడ్చలేరని అన్నారు. అయన ఆత్మకు శాంతి చేకూరాలని శంకర్ ఆకాంక్షించారు.

# రామోజీరావు గొప్ప మానవతావాది
### అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు ఆకాల మరణం రాష్ట్రానికే కాకుండా దేశానికి తీరని లోటు అని మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రామోజీరావు మరణం పట్ల ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీరావు గొప్ప మానవతావాదని కొనియాడారు.. దేశంలోతమకంటూ ఒక ప్రత్యేకతను సొంతం చేసుకున్న కొంతమంది ప్రముఖులలో ఆయన మొదటి స్థానంలో ఉంటారని అన్నారు.. ఈనాడు సంస్థతో పాటు రామోజీ ఫిలిం సిటీ.. శ్రీ సిటీ వంటి ఎన్నో సంస్థలను నెలకొల్పి వాటిని దేశంలోనే అగ్రగామి సంస్థలుగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తిని కొనియాడారు.

నైతిక విలువలకు కట్టుబడ్డ వ్యక్తి అన్నారు. ఏనాడు దిగజారి వ్యవహరించలేదని తన స్థానాన్ని చరిత్ర పుటల్లో సుస్థిరం చేసుకున్నారని కొనియాడారు. ఆయన జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. చరిత్ర ఉన్నంతవరకు ఆయనకంటూ ఒక ప్రత్యేక పేజీ ఉంటుందన్నారు. అటువంటి వ్యక్తులు అరుదని కొనియాడరు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన అభిమానులకు తన సానుభూతిని ఈ సందర్భంగా తెలియజేశారు.

# రామోజీరావు చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళి

**నరసన్నపేట, జూన్ 8, మేజర్‌న్యూస్:** నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఈనాడు గ్రూపుల చైర్మన్ రామోజీరావు అస్తమయంపై నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలోని టీడీపీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా రామోజీరావు చిత్రపటానికి బగ్గు రమణమూర్తి, టీడీపీ నేతలు నివాళి అర్పించారు. ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్, మీడియా దిగ్గజం రామోజీరావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఓ సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు ఎంతోమందికి ఉపాధి కల్పించి పత్రికా టీవీ రంగాలతో పాటు సినీ రంగాన్ని కూడా ముందుకు తీసుకెళ్లిన మహనీయులని ఆయన మరణం తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని,అక్షర యోధుడు దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. 'మీడియా రంగంలో రామోజీరావుది ప్రత్యేక శకం. ఈనాడు గ్రూప్ సంస్థలు స్థాపించి వేలాది మందికి ఉపాధి కల్పించారు. ఎన్నో సవాళ్లు, సమస్యలను అధిగమించి ఎవరికీ ఎక్కడా తలవంచకుండా విలువలతో సంస్థలు నడిపిన విధానం అందరికీ ఆదర్శనీయం.



మీడియా రంగంలో ఆయన ఓ శిఖరం రామోజీరావు ఇక లేరనే వార్త తెలుగు వారందరూ జీర్ణించుకోలేకపోతున్నారని రమణమూర్తి పేర్కొన్నారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు, ఈనాడు గ్రూప్ సంస్థల సిబ్బందికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చోడపల్లి పంచాయితీ నాయకులు ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు



**అచ్చుతాపురం, జూన్ 8, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి సుందరుపు విజయ్ కుమార్ గెలుపొందిన సందర్భంగా శనివారం చోడపల్లి పంచాయితీ జనసేన బీజేపీ టీడీపీ ఉమ్మడి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కర్రి వెంకటరమణ వడిశల సన్యాసి నాయుడు అచ్చుతాపురం మండలం కాపు సంఘం అధ్యక్షులు గెంజి రామకృష్ణ,గెంజి అప్పలరాజు పితాని రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా తీర్పును గౌరవిద్దాం

- ప్రజల్లోనే ఉందాం ప్రజా సమస్యలపై పోరాడదాం
- కార్యకర్తలకు మనో ధైర్యం ఇచ్చిన మలసాల భరత్ కుమార్
- ప్రజాసేవలోనే ఉంటానని హామీ



**అనకాపల్లి, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని అనకాపల్లి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ప్రకటించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం, తన కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో గత ఆరు నెలలుగా నాతో పాటు ఉండి, ఎన్నికల సమయంలో తన వెంట నడిచిన వారిని తాను ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. గెలిచినా.. ఓడినా...తాను ప్రజల మనిషినని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు ఆందోళన చెందవద్దని, ప్రజాసేవలోనే ఉంటానని హామీ ఇస్తూ మనోధైర్యం చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## రామోజీరావు మృతి సమాజానికి తీరనిలోటు

### సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు

**అనకాపల్లి, జూన్ 8, మేజర్‌న్యూస్:** రామోజీరావు మృతి సమాజానికి తీరని లోటు అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనాడు పత్రిక ద్వారా సమాజంలో అనేక సమస్యలను ప్రభుత్వాల దృష్టికి కథనాల ద్వారా తీసుకొని వచ్చి పరిష్కారం కోసం కృషి చేసిన గొప్ప అక్షర యోధుడు రామోజీరావు అన్నారు. రామోజీరావు మృతికి సిపిఐ సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతుందన్నారు. ప్రభుత్వాలు అహంకారంతో వ్యవహరించి, ప్రతిపక్షాల బలంగా లేనప్పుడు ఈనాడు పత్రిక ద్వారా గొప్ప ప్రతిపక్ష పాత్ర పోషించిన గొప్ప మేధావి మరణం ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు తీవ్ర నష్టం కలుగజేస్తుందని ఆయన తెలియజేసారు.

## పత్రికా రంగానికి వన్నెతెచ్చిన మహనీయులు రామోజీరావు : కేఎన్ఆర్



**గాజువాక, జూన్ 8, మేజర్‌న్యూస్:** పత్రికా రంగానికి వన్నెతెచ్చిన మహనీయులు రామోజీరావుని గాజువాక బిజెపి కన్వీనర్ కరణం రెడ్డి నర్సింగరావు అన్నారు. ఢిల్లీ ఆంధ్ర భవన్ మీడియా పాయింట్ దగ్గర రామోజీరావు చిత్ర పటానికి పలువురు నాయకులు ఘణ నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ దేశంలో పత్రిక రంగంకి వన్నె తెచ్చిన మహనీయులు రామోజీరావు అని అన్నారు. ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు అకాల మరణం పత్రికా రంగానికి తీరని లోటని అన్నారు. దేశ వ్యాప్తంగా ఎంతోమందికి మీడియా రంగంలో ఉపాది కల్పించార న్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు ,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ రాజు, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు ములకలపల్లి ప్రకాష్, యల్లబిల్లి వెంకటరావు, వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు నివాళులర్పించారు.

# జనసేన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**మెలియాపుట్టి, జూన్ 8, మేజర్‌న్యూస్:** జనసేన నియోజకవర్గ నాయకురాలు కోరికాన భవాని జన్మ దినోత్సవ సందర్బంగా మెలియాపుట్టి మండల కేంద్రంలో మండల జనసేన నాయకులు దుక్క బాలరాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. శనివారం జేమ్స్ ఆసుపత్రి వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు డోల క్రాంతి కుమార్, చంటి,ప్రశాద్, మణికంఠ, మోహన్,బీజేపీ నాయకులు సలాన శరత్ కుమార్, ఎస్ శ్రావణ్ , ఏరుసు శ్రీనివాస్ రెడ్డి,బస్వ పరమేష్ రెడ్డి, మాదుగుల భానుజీ రావు, వాసు, ఎం శ్రీనివాసరావు, నక్క వెంకటరావు,తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.

## రామోజీరావు మరణానికి ప్రగాఢ సంతాపం తెలిపిన నగర మేయర్



**ఆరిలోవ, జూన్ 8, మేజర్‌న్యూస్:** అక్షర శిల్ప రామోజీరావు మరణం దేశానికి తీరనిలోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నట్లు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. పత్రికా రంగం, సాహిత్యం, సినిమా, విద్యా రంగాలకు ఎన్న లేని సేవ లు అందించి, ఎంతోమందికి ఉపాధి కల్పించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.

# అక్షర శిల్పి చెరుకూరి రామోజీరావు

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** కష్టాన్ని, శ్రమను నమ్ముకొని అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచంలోనే రామోజీరావు అంటే ఏంటో మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రామికజీవి, పద్మ విభూషనుడు చెరుకూరి రామోజీరావు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కొనియాడారు. ఈనాడు, మార్గదర్శి గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు (88) ఆకస్మిక మరణం కారణంగా గంటా నూకరాజు ఘనంగా నివాళులర్పించారు. 1936 నవంబర్ 16వ తేదీన కృష్ణాజిల్లా పెదపారుపూడి గ్రామంలో తల్లి వెంకట సుబ్బమ్మ, తండ్రి వెంకట సుబ్బారావు దంపతులకు రామోజీరావు జన్మించారని అన్నారు. ఒక చిన్న రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన రామోజీరావు తెలుగు భాషపై మంచి దార్శనికత ఉందని అన్నారు. కష్టాన్ని, శ్రమను నమ్ముకొని అంచెలంచెలుగా ఎదిగి చిన్న ప్రియా పచ్చళ్ళతో మొదలైన ఆయన వ్యాపార సామ్రాజ్యం ఈనాడు దినపత్రిక, మార్గదర్శి చిట్ ఫండ్, ప్రియా ఫుడ్స్ మరియు కళాంజలి లాంటి వ్యాపార సంస్థలను స్థాపించి అతి తక్కువ సమయంలోనే ప్రపంచ దృష్టని తనవైపుకు మల్లించుకున్నారని అన్నారు. తను ఎంతో ఇష్టపడి స్థాపించుకున్న ఈనాడు దినపత్రికకు తనే ప్రచురణ కర్తగా ఉండేవారని అన్నారు. ఈనాడు వార్తాపత్రికలో వచ్చిన వార్తలు గాని, వ్యాసాలు గాని, ఇదీ సంగతి వంటి పొలిటికల్ కామెంట్స్ గాని ఇలా ఎన్నో ఆర్టికల్స్ పేపర్ ప్రియులను కట్టిపడేచాయి అనడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. గొప్ప అక్షరశిల్పి, ప్రచురణ కర్త అయిన రామోజీరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు దేవుడు అండగా ఉండాలని గంటా నూకరాజు కోరారు.

# అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో వైర్డు యాక్సెస్ నెట్వర్క్ పై వర్క్ షాప్



**భీమునిపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** తగరపువలస దరి, అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం నందు బి. ఎస్. ఎన్. ఎల్., విశాఖపట్నం సహకారంతో "వైర్డు యాక్సెస్ నెట్వర్క్ పై వర్క్ షాప్ (ఆప్టికల్ ఫైబర్ కమ్యూనికేషన్ ) మరియు కస్టమర్ ప్రెమిసెస్ పరికరాలు" పై శనివారం వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. రిసోర్స్ పర్సన్ డా.ఎం.సత్య ప్రసాద్ డి. జి. ఎమ్., బి. ఎస్. ఎన్. ఎల్. మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధిలో బి. ఎస్. ఎన్. ఎల్. ఇంక్యుబేషన్ సెంటర్ ఎలా కీలకపాత్రపోషించిందో వివరిస్తూ 5జి సాంకేతికతకు ఫైబర్ ఆప్టిక్ కమ్యూనికేషన్ ఏలా ఉపయోగ పడుతుందో తెలిపారు. ఈ వర్క్ షాప్ లో బాగంగా వైర్డు యాక్సెస్ పరికరాలు పని చేసే విధానాన్ని బి. ఎస్. ఎన్. ఎల్. నిపుణులు చూపించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ, మాట్లాడుతూ విద్యావేత్తలు మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడానికి ఇటువంటి వర్క్ షాప్ ఉపయోగపడుతుంది అని చెప్పారు. కళాశాల డైరెక్టర్ డా.ఎ. చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిశ్రమల్లో డిమాండ్ కు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలనిచెప్పారు. ఇ.సి.ఇ విభాగదిపతి వి . శివభాస్కర్ రావు, కమ్యూనికేషన్‌లో ఇటీవలి జరిగిన నూతన సాంకేతిక అభివృద్ధి గురించి వివరించారు. ఈ వర్క షాప్ లో 72 మందీ అధ్యాపకులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరైన మహోన్నత వ్యక్తి రామోజీరావు

### రామోజీ కి ఘన నివాళులు అర్పించిన నర్సీపట్నం జాప్ యూనియన్



**నర్సీపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఈనాడునే తన ఇంటిపేరుగా ప్రసిద్ధిగాంచి, క్రమశిక్షణకు మారుపేరైన మహోన్నత వ్యక్తి రామోజీరావు అని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్ ) రాష్ట్ర కార్యదర్శి యలమంచిలి వేణు అన్నారు. శనివారం జాప్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సంతాప కార్యక్రమంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి యూనియన్ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యలమంచిలి వేణు మాట్లాడుతూ, మీడియా మొఘల్ రామోజీరావు ఇక లేరనే వార్త జర్నలిస్టులందరినీ తీవ్రంగా కలచివేసిందన్నారు. దేశంలో వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించిన ఘనత రామోజీరావుకే దక్కుతుందన్నారు. 1974కు ముందు ఉత్తరాంధ్ర, తూర్పుగోదావరి జిల్లాలకు దినపత్రికలు మరునాడు మధ్యాహ్నం వచ్చేవన్నారు. పాఠకులకు వార్తలు సత్వరం అందించాలనే ఉద్దేశంతో 1974లో విశాఖలో మొట్టమొదటిసారిగా దినపత్రిక ముద్రణ రామోజీరావు ప్రారంభించారన్నారు. మీడియా రంగంలో ఆయన ఉపాధితో పాటు శిక్షణ ఇప్పించేవాన్నారు. కొంతమంది విలేకరులకు ఈనాడు ఇంటిపేరుగా మారిందనడంలో అతిశయోక్తి లేదన్నారు. అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఈనాడు పత్రికను నెంబర్ వన్ స్థాయిలో రామోజీరావు నిలిపారన్నారు. పత్రికా రంగానికి సంబంధించి ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పులిగా రామ్మోహన మురళి, కార్యదర్శి లంక శివకుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు కోట్ని రాజశేఖర్, కార్యదర్శి జెట్టి శంకర్, గౌరవ అధ్యక్షుడు గొర్లె రాజు, కోటిబాబు, రహీం, మహేష్, ఎల్ వి రమణ, శివ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో అన్న సమారాధన



**గాజువాక, జూన్ 8, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 65వ వార్డ్ వాంబే కాలనీ వెంకటాద్రి కొండపై వెలసిన కలియుగ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. ప్రతి శనివారం ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన నిర్వహిస్తున్నారు. శనివారం నాడు ఆలయ కమిటీ సేవకులు ఆర్థిక సహాయంతో అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిజీఎమ్ వైజాగ్ స్టీల్ సుబ్బయ్య గణేష్ బాబు , మిత్తనీ అప్పల రెడ్డి హాజరై అన్న సమారాధనను ప్రారంభించారు. ముఖ్యఅతిథిలు మాట్లాడతూ స్వామివారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండాలని స్వామివారిని కోరుకుందాం అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు, పండూరి రామరావు, గౌరుసు రామలక్ష్మి, తిప్పల స్వాతి,రత్నం,చిన్నమ్మలు,పద్మ,శరగడంసావిత్రి, లక్ష్మి, నాగమణి, వరలక్ష్మి,కవిత, స్వాతి,అరుణ, సరోజినీ , సొంతశ్,వరలక్ష్మి , బాధి లక్ష్మి , అనార్కాళీ, చాందిని, వెంకటలక్ష్మి , కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# ప్రధాని మోదీ ప్రమాణస్వీకార మహోత్సవానికి అడిగర్ల సతీష్



**నర్సీపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** భారతదేశ ప్రధాన మంత్రిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణస్వీకార మహోత్సవానికి అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాలిటీలోని బలిఘట్టం గ్రామానికీ చెందిన బి.జె.వై.యమ్ రాష్ట్ర పధాధికారి అడిగర్ల సతీష్ ను ఆహ్వానించారు. ఈ మేరకు ఢిల్లీ కేంద్ర కార్యాలయం నుంచి ఆహ్వానం అందినట్లు సతీష్ వెల్లడించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ఢిల్లీలో జరిగే నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారంలో ప్రపంచదేశాల అధినేతలతో పాటు దేశంలోని వివిధ వర్గాల ప్రముఖులు సుమారు ఎనిమిదివేల మంది హాజరవుతున్నారన్నారు. ఇటువంటి మహత్తర కార్యక్రమానికి తనకు ఆహ్వానం రావటం ఆనందంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి క్షేత్ర స్థాయిలో కృషి చేసిన వారికి, సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉన్నవారికి, నమో యాప్ విజేతలకు, వికసిత భారత్ అంబాసిడర్లకు, నాయకులు, కార్యకర్తలకు ఈ అవకాశం దక్కుతుందని ఆయన అన్నారు. శనివారం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి ఢిల్లీ బయలుదేరి వెళుతున్నామని సతీష్ తెలిపారు.

# రామోజీరావు మరణం మీడియా రంగానికి తీరనిలోటు

### ఘన నివాళులు అర్పించిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 8, మేజర్‌న్యూస్:** రామోజీ గ్రూపు సంస్థల అధినేత,మీడియా,సినీ,టీవీ రంగాల్లో దిగ్గజంగా వెలిగిన చెరుకూరి రామోజీరావు మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కల్గించిందని అనకాపల్లి ఎంపి సీఎం రమేష్ అన్నారు. శనివారం న్యూ ఢిల్లీలో ఆంధ్రాభవన్ మీడియా పాయింట్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఎం రమేష్ మాట్లాడుతూ రామోజీరావు ఒక వ్యక్తి కాదు శక్తి అని అభివర్ణించారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలిపి,ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. రామోజీరావు వ్యాపారాల్లో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నా మొక్కవోని దీక్షతో విజయపథంలో నడిపించిన మహా వ్యక్తి అని పేర్కొన్నారు. పచ్చళ్ళ నుంచి పత్రికల వరకూ ఆయన వ్యాపార ప్రస్థానం అందరికీ ఆదర్శనీయమన్నారు. రామోజీరావు ఒక భారతీయ వ్యాపారవేత్తగా, ఈనాడు గ్రూపు సంస్థల అధినేత గా ప్రపంచంలోనే పేరు తెచ్చుకున్న మహా మేధావని అన్నారు2016లో భారత ప్రభుత్వం రామోజీరావు ను దేశ రెండో అత్యున్నత పురస్కారమైన పద్మవిభూషణ్ తో సత్కరించడం అనేది ఆయన పరిపూర్ణత్వానికి నిదర్శనమని సిఎం రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్ ఎల్ సి పివిఎన్ మాధవ్,నరసాపురం ఎంపి శ్రీనివాస వర్మ,విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని), ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు,విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు తదితరులు పాల్గొని రామోజీరావుకు ఘన నివాళులు అర్పించారు.

## అన్నవరం దేవస్థానానికి పాదయాత్ర



**పాయకరావుపేట, జూన్ 8, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట ఎన్డీఏ కూటమి అభ్యర్థిని వంగలపూడి అనిత సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే, పాదయాత్ర చేసుకుంటూ వెళ్లి అన్నవరం సత్యదేవుని దర్శించుకుంటానని పాయకరావుపేట టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను మొక్కుకున్నారు. ఎన్నికల్లో వంగలపూడి అనిత భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందడంతో శనివారం పెదిరెడ్డి శ్రీను పాదయాత్ర చేసుకుంటూ కాలినడకన అన్నవరం వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,బొంది కాశీ విశ్వనాథ్,భాస్కర్ చౌదరి,గుల్లా నాగరాజు,కసింకోట సత్తిబాబు,ముంజలూరి దుర్గాప్రసాద్,వేములపూడి అప్పారావు,కట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అక్షర ఋషి రామోజీరావుకు అశ్రునివాళి

### డిఎల్‌డీఏ చైర్మెన్ గాడు వెంకటప్పుడు



**భీమునిపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ అక్షర ఆశా కిరణం,వార్తా రంగ దిగ్గజం, పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖ్యాతిని భారతదేశం లోనే కాకుండా ప్రపంచ నలుమూలలకు అటు మీడియా రంగంలోను,ఇటు సినీ రంగంలోను వ్యాపింప చేసిన ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మరణ వార్త శోక సముద్రంలో ముంచింది అని,ఆ మహనీయునికి విశాఖపట్నం జిల్లా పశుగణాభివృద్ధి సంగం ఛైర్మన్ గాడు వెంకటప్పుడు ఘన నివాళులు అర్పించారు. శనివారం సింగనబంధ గ్రామంలో రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. రామోజీరావు భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఈ సందర్భంగా గాడు వెంకటప్పుడు అన్నారు. పత్రిక భాష స్థానంలో సామాన్యుడికి అర్థమయ్యే వాడుక భాషలో వార్తలను అందించి అందరికీ చేరువయ్యారని తెలిపారు. రామోజీరావు మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా పశుగణాభివృద్ధి సంగం ఛైర్మన్ గాడు వెంకటప్పుడు, సింగనబంధ సర్పంచ్ గాడు వెంకటనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుడ్డాల ఎల్లయ్య, గాడు తాతినాయుడు, మజ్జి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## గంటా అభినందనలు తెలిపిన బీజేపీ నాయకులు




**భీమునిపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఇటీవల వెలువడిన సార్వత్రిక ఎన్నికల పలితాల్లో భీమిలి నియోజకవర్గం చరిత్రలో కనీవినీ ఎరుగని సుమారు లక్ష ఓట్ల మెజారిటీతో శాసన సభ్యులుగా గెలిపొందిన గంటా శ్రీనివాసరావుని భీమిలి నియోజకవర్గ బీజేపి నాయకులు అభినందించడం జరిగింది. భీమిలి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు అధ్యక్షతన జరిగిన ఈ అభినందన కార్యక్రమంలో షిప్పింగ్ కార్పొరేషన్ ఇండిపెండెంట్ డైరెక్టర్ కేవీప్పీ చక్రవర్తి, బిజెపి జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి, నాలుగో డివిజన్ అధ్యక్షులు ఊళ్ళ కొండబాబు పాల్గొన్నారు.

## కూటమి గెలుపులో జన సైనికులు కీలక పాత్ర :మజ్జి శ్రీను




**అనందపురం, జూన్ 8, మేజిన్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 లో జరిగిన ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్రం మొత్తంగా 164 సీట్లు తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి కూటమికి రావడం ఆనందంగా ఉందని జనసేన విశాఖ జిల్లా రూరల్ కార్యదర్శి మజ్జి శ్రీను తెలిపారు. భీమిలి నియోజకవర్గంలో తెలుగుదేశం కూటమి అభ్యర్థి కి 92, వేలు మెజార్టీతోగెలవడం సంతోషంగా ఉందని, ఈ గెలుపులో జనసైనికులు నాయకులు పటిష్టంగా పనిచేశారని విజయంలో వారు పాత్ర కీలక పాత్ర పోషిం చి కూటమి విజయానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల పిలుపుమేరకు ఎన్నికల్లో బాధ్యతగా పనిచేశారని సేవలను కొనియాడారు. అలాగే తెలుగుదే శం, బిజెపి నాయకులు తమ వంతుగా సహకారం అందించారని మజ్జి శ్రీను తెలిపారు.

## రామోజీ రావుకు నివాళులు అర్పించిన ఎం.పి.అప్పలనాయుడు



**విజయనగరం కలెక్టరేట్, జూన్ 8, మేజర్‌న్యూస్:** అక్షర యోధుడు,రామోజీ గ్రూప్ సంస్థల అధినేత శ్రీ చెరుకూరి రామోజీరావు పార్థివ దేహానికి హైదరాబాదు ఫిలిం సిటీలో శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్‌తో కలిసి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, సహచర ఎంపీలతో కలిసి రామోజీరావుకు పార్థివదేహానికి నివాళులర్పించారు.

## వెలమ సామాజిక వర్గానికి కేంద్ర రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రి పదవులు కేటాయించాలి

### ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లగుడు గోవిందరావు డిమాండ్



కె కోటపాడు, జూన్ 8, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లగుడు గోవిందరావు ఆద్వర్యంలో నేడు శనివారం ఉదయం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లగుడు గోవిందరావు మాట్లాడుతూ ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రంలో శాసన సభ, పార్లమెంట్ 2024 ఎన్నికల్లో విజయం సాధించిన వెలమ సామాజిక వర్గానికి చెందిన శ్రీకాకుళం ఎంపీ శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడుకి, అనకాపల్లి ఎంపీ సి ఎం రమేష్‌కి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చం నాయుడుకి, నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడుకి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణకి, శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారికి, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయనకి, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకి శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌కి, నరసన్న పేట ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 60 లక్షలు వెలమ ప్రజలు తరుపున, ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం తరపున ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు, శుభాభినందనలు తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన వెలమ సామాజిక వర్గానికి కేంద్ర, రాష్ట్ర క్యాబినెట్‌లో సముచిత స్థానం ప్రాధాన్యత కల్పించాలని, కేంద్ర రైల్వే లేదా రూరల్ డెవలప్మెంట్ మంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడుకి, సి ఎం రమేష్ లకు ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్‌లో మూడు మంత్రి పదవులు కేటాయిం చాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన బత్తిన గోవింద్



పాయకరావుపేట, జూన్ 8, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మంగళగిరిలో పాయకరావుపేట నందమూరి కల్చర్ యూత్ ఫ్యాన్స్ సెక్రటరీ బత్తిన గోవింద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి తరపున నారా లోకేష్ మంగళగిరిలో 91413 ఓట్ల భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తమ అభిమాన యువ నాయకుడు లోకేష్‌కు బత్తిన గోవింద్ శుభాకాంక్షలు తెలిపారు.

## పంచకర్లకు అభినందనల వెల్లువ



విశాఖపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్: పెందుర్తి కూట మి జనసేన ఎమ్మెల్యే గా విజ యం సాధించిన పంచకర్ల రమే ష్ బాబును పలువురు కూట మి నాయకులు ఆయను. కలిసి శుభాకంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు వెన్నెల సన్నిబాబు (ఎన్ సి ఆర్ సి వైస్ చైర్మన్ )చిన్నయ్యపాలెం గ్రామం సబ్బవరం మండలం నుండి పంచకర్ల రమేష్ బాబును కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు పోతల కనకరాజు ఎంపీ.టి.సి గొర్లి కృష్ణ చైతన్య కూడా అభినందనలు తెలియజేశారు.

## ఆధునిక మీడియా సామ్రాట్ రామోజీ



బొబ్బిలి, జూన్ 8, మేజర్‌న్యూస్: ఆధునిక మీడియా సామ్రాట్ ,ఈనాడు ఈ టివి మూలవిరాట్, ప్రపంచంలో నే అతిపెద్ద సినిమా స్టూడియో రామోజీ ఫిలిం సిటీ సృష్టి కర్త దేశంలో ఈనాడును శా ఖోపశాఖలుగా విస్తరింపచేసిన ఘనత రామోజీరావు కు చెందుతుందని కారుణ్య ఫౌండేషన్ అదినేత జె సి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దాని నీడలో జర్నలిస్టులకు, పాత్రికేయలుకు, రచయితలకు, కవులకు, భాషావేత్తలకు, కళాకారులకు ఆశ్రయం కల్పించి బ్రతుకు దెరువు చూపినవాడు, సమాజాహిత రచనలతో ఎంతో మంది కి మార్గ దర్శకులు అయ్యారని కొనియాడారు. ప్రత్యేకించి ఈనాడు ఈ టివి ద్వారా తెలుగుభాష పరిరక్షణకు,చైతన్యానికి అలుపెరుగని కృషి చేసిన వాడు, తెలుగు పాఠకుని విశ్వాసనీయతను చూరగోనెల ఈనాడును మలచిన అక్షర శిల్పి, ఈనాడు అధినేత పద్మవిభూషణ్ రామోజీ ఆకస్మిక మరణం పత్రిక రంగానికి తీరని లోటు దానిని ఎవరూ పూడ్చలేరు వారీమృతికి ప్రఘాడ సంతాపాన్ని తెలియచేసారు.

# దేశానికి తీరని లోటు. రామోజీరావు మరణం

### పలాస ఎమ్మెల్యే గౌత శిరీష

పలాస/మందస, జూన్ 8, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం తెలుగుదేశం పార్టీ పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష మరియు ప్రజా సంఘాలు తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్రవేసిన ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ అస్తమయం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. అని ఎమ్మెల్యే శిరీష ,, స్వచ్ఛంద సేవా సంఘం నాయకులు అన్నారు ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసింది. అని అక్షర యోధుడుగా రామోజీ తెలుగు రాష్ట్రాలకు, దేశానికి ఎన్నో సేవలు అందించారు. తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్రవేసిన శ్రీ రామోజీ తెలుగు ప్రజల ఆస్తి. ఆయన మరణం తెలుగు ప్రజలకే కాదు....దేశానికి కూడా తీరని లోటు. సమాజ హితం కోసం అనుక్షణం పనిచేసిన ఆయన కీర్తి అజరామరం. ఈనాడు గ్రూపు సంస్థల స్థాపనతో వేల మందికి ఉపాధి కల్పించారు. మీడియా రంగంలో రామోజీ ది ప్రత్యేకమైన శకం. ఎన్నో సవాళ్లను, సమస్యలను అధిగమించి...ఎక్కడా తలవంచకుండా శ్రీ రామోజీరావు విలువలతో సంస్థలను నడిపిన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం. దశాబ్దాల తన ప్రయాణంలో అనుక్షణం ప్రజల మంచి కోసం, సమాజ హితం కోసం శ్రీ రామోజీరావు పనిచేశారు. మీడియా రంగంలో ఆయనొక శిఖరం, ఆయన ఇక లేరు అనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నాము. మంచిని మంచి, చెడును చెడు అని చెప్పే ఆయన తీరు... సమస్యలపై పోరాటంలో ఆయన నాకు ఒక స్ఫూర్తి. ప్రజలకు మంచి పాలసీలు అందించే విషయంలో శ్రీరామోజీ సూచనలు, సలహాలు ఎప్పుడూ ఉన్నతంగా ఉండేవి. రామోజీ అస్తమయంపై వారి కుటుంబ సభ్యులకు, ఈనాడు గ్రూపు సంస్థల సిబ్బందికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా ప్రజానీకం.

# క్షేత్రస్థాయిలో జ్వరనిర్ధారణ పరీక్షలు మెరుగుపరచాలి

- జిల్లామలేరియా అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు
- పి హెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎమ్ఓ డాక్టర్ జగన్మో హనరావు
- పి హెచ్ సిలో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలి



గరుగుబిల్లి, జూన్ 8, మేజర్‌న్యూస్: క్షేత్రస్థాయిలో జ్వర నిర్ధారణ పరీక్షలు మెరుగు పరచాలని పార్వతీపురం మన్యం జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ తెర్లి జగన్మోహనరావు స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి క్షేత్ర స్థాయిలో మరియు ఆరోగ్య కేంద్రంలో జ్వర నిర్ధారణ పరీక్షలు ఏమేరకు చేపడుతున్నారో నివేదికలు పరిశీలించి, క్షేత్ర స్థాయిలో రక్తపూతల సేకరణ (ఏక్టివ్ సర్వలెన్స్) పెంపొందించేలా చర్యలు చేపట్టాలని సిబ్బందిని డాక్టర్ జగన్మోహనరావు ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు గ్రామాల నుంచి సీజనల్ జ్వర లక్షణాలతో ఎవరు వచ్చినా వెంటనే మలేరియా, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు జరపాలన్నారు. పి హెచ్ సి లో మలేరియా నిర్ధారణకు మైక్రోస్కోప్ పరీక్షా పద్ధతి తప్పని సరి అని అన్నారు. ఆసుపత్రిలో కుక్కకాటు, పాముకాటు చికిత్స కొరకు అవసరమైన ఏఆర్వి, ఏఎస్వి ,ఇంజక్షన్లు, సిద్ధంగా ఉంచాలన్నారు. పి హెచ్ సి లో సాధారణ ప్రసవాలు అధిక సంఖ్యలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. వైద్య సిబ్బంది అందు బాటులో ఉంటూ క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు దోమల నియంత్రణ చర్యలు, డ్రైడే కార్యక్రమాలు చేపడు తూ సీజనల్ వ్యాదులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈపరిశీలనలో వైద్యాధికారి డాక్టర్ ఎస్. సంతోష్ కుమార్, ఏఎంఓ సూర్యనారాయణ, హెచ్ వి చింతాడ ఉదయకుమారి, ల్యాబ్ టెక్నీషి యన్ పి శ్రీనువాసరావు, వైద్య సిబ్బంది అల్లు సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావుకు నివాళులర్పించిన టిడిపి నాయకులు



గరుగుబిల్లి, జూన్ 8, మేజర్‌న్యూస్: ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతిపట్ల మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గొర్లి కిషోర్ కుమార్, తోటపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆర్నిపల్లి గంగా ధరనాయుడు

- నివాళులర్పించిన టిడిపి నాయకులు కిషోర్, గంగాధర నాయుడు తదితరులు
- రామోజీరావు మృతి దేశానికి తీరనిలోటు

తదితరులు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఈమేరకు మండల పరిధిలోని రావివలస గ్రామంలో శనివారం ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు చిత్రపటంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మీడియా రంగాన్ని సరికొత్త ధోరణుల్లో ఎంతో ఎత్తుకు తీసుకు వెళ్లిన రామోజీరావు మరణం దేశం లోని మీడియా రంగానికి, ప్రత్యేకం గా ఈనాడు గ్రూప్ సంస్థలకు తీరనిలోటని పేర్కొన్నారు. ఎన్నో సవాళ్లను సమస్యలను అధిగమించి ఎక్కడా తలవంచకుండా రామోజీ రావు విలువలతో సంస్థల నడిపిన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా రామోజీరావు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమం లో మిరియాల వెంకట నాయుడు, మర్రాపు నాగరాజు, ఏ సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏథర్ రిజ్టా పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎలక్ట్రిక్ స్కూటర్

విశాఖపట్నం, జూన్ 8, మేజర్‌న్యూస్: భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారులలో ఒకటైన ఏథర్ ఎనర్జీ, దాని మొదటి ఫ్యామిలీ స్కూటర్ రిజ్టాను విడుదల చేసింది. రిజ్టా అనేది కుటుంబ అవసరాలకు వినియో గించుకునేందుకు ఎలక్ట్రిక్ స్కూటర్‌ని కొనుగోలు చేయాలనుకునే వారికి ఒక అత్యుత్తమ ఎంపిక. ఇది పుష్కలమైన స్టోరేజ్, పెద్ద సీటు, చక్కని సౌకర్యం, సౌల భ్యాన్ని, భద్రతను అందిస్తుంది. ఇది నడపడం సులభంగా, తేలికగా అనిపిస్తుంది. మొత్తం రైడింగ్ అనుభవాన్ని మెరుగుపరిచే అద్భుతమైన ఫీచర్‌లను ఇది కలిగి ఉంది.

**డిజైన్, స్పేస్, కంఫర్ట్**

రిజ్టా ఆధునిక రూపంతో, వివిధ రకాల శక్తివంతమైన మరియు ఆకర్షణీయమైన రంగులలో వస్తుంది. ఒక సాధారణ భారతీయ కుటుంబానికి సౌలభ్యం, సౌకర్యాన్ని కల్పించే రిజ్టాలో పెద్ద సీటు, భారీ స్టోరేజ్‌కు సీట్ కింద స్థలం, విశాలమైన ఫ్లోర్‌బోర్డ్ ఉన్నాయి. ఏథర్ రిజ్టా సెగ్మెంట్‌లో అతి పొడవైన సీటును కలిగి ఉంది. ఇది ఇద్దరు పెద్దలు, ఒక బ్యాగ్‌కు సరిపోయేంత పెద్దదిగా ఉంటుంది. బాగా డిజైన్ చేయబడిన 34 లీటర్ల బూట్ స్పేస్‌ను రిజ్టా అందిస్తుండగా, ఇది సెగ్మెంట్‌లో అతిపెద్దది. రిజ్టాలోని స్టోరేజ్ బూట్‌లో ఫుల్ ఫేస్ మరియు హాఫ్ ఫేస్ హెల్మెట్‌కు సౌకర్యవంతంగా సరిపోవడంతో పాటు ఇంకా కొన్ని వస్తువులను నిలువ చేసుకునేందుకు స్థలం ఉంటుంది. స్టోరేజ్ కంపార్ట్‌మెంట్‌లో మొబైల్, ఇతర చిన్న ఎలక్ట్రానిక్ వస్తువులను ఛార్జ్ చేసేందుకు ఉపయోగించే ఛార్జింగ్ స్లాట్ కూడా ఉంది. రిజ్టాలో వాలెట్, కీలు మరియు శుభ్రపరిచే వస్త్రం వంటి చిన్న వస్తువులను నిలువ చేసుకునేందుకు సీటు కింద జోయి పాకెట్‌గా వ్యవహరించే చిన్న స్టోరేజ్ కంపార్ట్‌మెంట్ కూడా ఉంది. ఏథర్ రిజ్టా పట్టణ ప్రయాణంలో రైడర్, పిలియన్ సౌకర్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ శ్రేణిలో అత్యంత సౌకర్యవంతమైన స్కూటర్ సీట్లలో ఒకదాన్ని పరిచయం చేసింది. రిజ్టా సీటు మందపాటి, దృఢమైన ఫోమ్ నిర్మాణాన్ని కలిగి ఉంది. ఇది సౌకర్యవంతమైన ఇంకా స్థిరమైన సీటింగ్ భంగిమను అందిస్తుంది. పిలియన్ సౌకర్యాన్ని మెరుగుపరుస్తూ, ఏథర్ అద్భుతంగా నడుముకు సపోర్ట్‌ను, సేఫ్టీని అందించే పిలియన్ బ్యాక్‌రెస్ట్‌ను పరిచయం చేసింది. రిజ్టా %% వేరియంట్‌లలో బ్యాక్‌రెస్ట్ చేర్చుతుండగా, రిజ్టాలో అనుబంధంగా అందిస్తున్నారు

**ఏథర్ రిజ్టా–మీ తదుపరి ఉత్తమ కొనుగోలు!**

రిజ్టా అనేది కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఆనందించగలిగే సౌకర్యవంతమైన, ఆచరణాత్మకమైన, ఆధారపడదగిన స్కూటర్. దాని విశాలమైన డిజైన్, సహజమైన నియంత్రణలు, ఆలోచనాత్మకమైన మెరుగులు, నమ్మదగిన మరియు ఆనందించే రైడ్‌ను కోరుకునే వారికి ఇది ఒక అత్యుత్తమ ఎంపికగా ఉంటుంది. ఇది నిజంగా సమతుల్య, వినియోగదారు–స్నేహపూర్వక అనుభవాన్ని అందించడంలో శ్రేష్ఠమైనదిగా, దాని ధరకు బాగా విలువైనదిగా చేస్తుంది.

**లభ్యత, ధర**

జూన్ 2024లో మొదలయ్యే డెలివరీలతో బుకింగ్‌లు ప్రారంభం అవుతాయి. అలాగే, 2.9 బ్యాటరీ కలిగిన రిజ్టా ధర రూ.1,09,999, 2.9, 3.7 %ఎౌప్త్ర% బ్యాటరీలతో రిజ్టా ధర వరుసగా రూ.124,999, రూ.144,999 (ఎక్స్–షోరూమ్ బెంగళూరు). రిజ్టా మూడు మోనోటోన్ రంగులలో అందుబాటులో ఉంది, రిజ్టా మూడు మోనోటోన్ మరియు నాలుగు డ్యూయల్–టోన్ ఎంపికలతో సహా ఏడు రంగులలో వస్తుంది. రోజువారీ ప్రయాణాలకు మరియు స్వల్ప–దూర ప్రయాణాలకు ఇవి అనువుగా ఉంటాయి. ఏథర్ రిజ్టా గురించి మరింత సమాచారానికి, ముందస్తుగా మీరు ఆర్డర్ చేయడానికి, దయచేసి ఏథర్ ఎనర్జీ ని సందర్శించండి.

**పనితీరు, పరిధి**

2.9 కిలోవాట్ బ్యాటరీతో రిజ్టా, రిజ్టా లు 123 కిమీల ఐడీసీ పరిధిని అందిస్తుండగా, 3.7 %ఎౌప్త్ర% బ్యాటరీ కలిగిన రిజ్టా ఒక్కసారి ఛార్జ్ చేస్తే 159 కిమీ దూరం ప్రయాణించేందుకు అవకాశం కల్పిస్తుంది. ఇవి 80 కిమీ/గంటకు గరిష్ట వేగంతో, స్కూటర్‌లో– జిప్ మోడ్ మరియు స్మార్ట్ ఎకో మోడ్ ఉన్నాయి. ఉత్పత్తి లీనియర్ థొరెటల్ ప్రతిస్పందన అన్ని నైపుణ్య–స్థాయిల రైడర్‌లు స్కూటర్‌ను నడపడాన్ని సులభతరం చేస్తూ, పార్కింగ్ స్థలాలలో నిటారుగా ఉన్న వాలులపై సులభంగా నడపవచ్చు. మొత్తంమీద, రిజ్టా సౌకర్యవంతమైన సిటీ రైడింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ వాహనం ఏథర్ మ్యాజిక్ ట్విస్ట్ ఫీచర్‌తో వస్తోంది. ఇది సాంప్రదాయ రీజెనరేటివ్ బ్రేకింగ్ పరిణామం, స్కూటర్‌ను పూర్తిగా ఆపివేయగలదు మరియు 100% బ్యాటరీ ఛార్జ్‌లో కూడా పని చేస్తుంది. మ్యాజిక్ ట్విస్ట్‌తో, వినియోగదారులు థొరెటల్‌పై ప్రతికూల ఇన్‌పుట్‌తో బ్రేక్ చేయవచ్చు. ఇది అత్యంత సహజమైనది, వినూత్నమైనది, సరదాగా ఉంటుంది మరియు సిటీ రైడింగ్ పరిస్థితులలో చాలా ఆచరణాత్మకంగా, సౌకర్యవంతంగా ఉంటుంది.

**రాజీపడని భద్రత**

ఏథర్ ఎనర్జీ తన ఉత్పత్తులలో బహుళ భద్రతా లక్షణాలను పొందుపరచడం ద్వారా ద్విచక్ర వాహనదారులకు భద్రతకు ప్రాధాన్యతనిచ్చింది. రిజ్టాతో, ఏథర్ స్కిడ్‌కంట్రోల్, కంకర, ఇసుక, నీరు లేదా నూనె వంటి తక్కువ–ఘర్షణ ఉపరితలాలపై ట్రాక్షన్ కోల్పోకుండా నిరోధించేందుకు మోటార్ టార్క్‌ను నిర్వహించే యాజమాన్య ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్‌ను పరిచయం చేసింది. ఇతర భద్రతా లక్షణాలలో ఫాల్‌సేఫ్ ఉన్నాయి.

ఇది వాహనం పక్కకు వాలి పడినపడిపో యినట్లు గుర్తించిన వెంటనే మోటారును స్విచ్ ఆఫ్ చేస్తుంది. మీరు అకస్మాత్తుగా ఆగిపోతున్నట్లు వెనుక ఉన్న వాహనానికి సూచించడానికి టెయిల్ లైట్‌ను వేగంగా ఫ్లాష్ చేసే ఎమర్జెన్సీ స్టాప్ సిస్టమ్ ఇందులో ఉంది.

అదనంగా, కొత్త ఏథర్ స్టాక్ 6లో భాగమైన 'లైవ్ లొకేషన్ షేరింగ్'ని సాఫ్ట్‌వేర్‌తో అందుబాటులోకి తీసుకురాగా, రైడర్‌లు తమ లొకేషన్‌ను ప్రీసెట్ కాంటాక్ట్‌తో కొన్ని క్లిక్‌లలో షేర్ చేసుకునేందుకు అనుమతిస్తుంది, అత్యవసర పరిస్థితుల్లో రైడర్‌ల భద్రతను మెరుగుపరుస్తుంది.

## రామోజీకు నివాళులర్పించిన టీడీపీ నాయకులు



పాయకరావుపేట, జూన్ 8, మేజర్‌న్యూస్: అక్షర యోధుడు ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మృతి పట్ల పాయకరావుపేట టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జూరెడ్డి ప్రసాద్,భాస్కర్ చౌదరి,మల్లపు రెడ్డి రమాకుమారి,మల్లిపెద్ది వెంకటరమణ, వేములపూడి అప్పారావు,బత్తిన అచ్చిరాజు,కట్టా శ్రీను, కట్టా దొర, బోడపాటి శ్రీను, లెక్కల గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతిపట్ల సంతాపం

- నివాళులర్పించిన మండల టిడిపి కన్వీనర్ మధు తదితరులు
- రామోజీరావు మృతి దేశానికి తీరనిలోటు



గరుగుబిల్లి, జూన్ 8, మేజర్‌న్యూస్: భారతదేశ మీడియా రంగంలో అగ్రగణ్యులు, ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతిపట్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధు సూదనరావు తదితరులు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఈమేరకు మండల పరిధిలోని నాగూరు గ్రామంలో శనివారం ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం టిడిపి కన్వీనర్ మధుసూధనరావు మాట్లాడుతూ మీడియా రంగాన్ని సరికొత్త ధోరణుల్లో ఎంతో ఎత్తుకు తీసుకు వెళ్లిన రామోజీరావు మరణం దేశం లోని మీడియా రంగానికి, ప్రత్యేకంగా ఈనాడు గ్రూప్ సంస్థలకు తీరనిలోటని పేర్కొన్నారు. ఎన్నో సవాళ్లను సమస్యలను అధిగమించి ఎక్కడా తలవంచకుండా రామోజీ రావు విలువలతో సంస్థల నడిపిన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శ నీయమని, దశాబ్దాల తన ప్రయా ణంలో అనుక్షణం ప్రజల మంచికోసం సమాజ హితం కోసం రామోజీరావు పనిచేశారని మధుసూదనరావు తెలిపారు. అదేవిధంగా రామోజీరావు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు పాల్గొని రామోజీరావు చిత్రపటంకు నివాళులర్పించారు.

## 13వ తేదీన కామాక్షి అమ్మవారి దేవాలయం పంచమ వార్షికోత్సవము



విజయనగరం టౌన్, జూన్ 8, మేజర్‌న్యూస్: జ్యేష్ఠ శుద్ధ సప్తమి గురువారం బొండాడ వీధిలో వేంచేసియున్న మహాగణపతి శ్రీ కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి వారి దేవాలయ పంచమ వార్షికోత్సవ ఉత్సవములు నిర్వహించబడునని ఆలయ పాలకమండలి అధ్యక్షుడు అప్పలబత్తుల సోమరాజు తెలిపారు. శనివారం దేవాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 13వ తేదీ ఉదయం 6.00 గంటల నుండి పంచామృత అభిషేకములు,అలంకరణ, కలశస్థాపన, అర్చన, భూపుర చక్ర అలంకరణ, దేవి దేవతా మూర్తుల హవణం 9.00గంటలకు మూలమూర్తులకు ప్రత్యేక వస్త్ర ఆభరణ అలంకరణ ,10.00 గంటలకు సువాసినిలతో శ్రీచక్ర సహస్రకుంకుమార్చన, లలితాపారాయణము హరే శ్రీనివాస్ బృందం వారిచే సాయంత్రం కోలాట కార్యక్రమము, 6.00 గంటలకు శ్రీశ్రీశ్రీ కామాక్షి దేవి ఏకాంబరేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించబడునని ఆలయ ప్రధాన అర్చకులుబ్రహ్మశ్రీ లక్కోజు ఓంకార్ ఆచార్య సిద్ధాంతి తెలిపారు. ఆలయవార్షికోత్సవము సందర్భంగా అమ్మవారికి 108 చీరలతో అలంకరణ జరుగునని చెప్పారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమములో ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్బంగా పలువురు అభినందనలు



బొబ్బిలి, జూన్ 8, మేజర్‌న్యూస్: బొబ్బిలి మండల పరిషత్ అధికారిగా ఏడాది పూర్తి చేసుకున్న ఎంపిడిఓ పి. రవికుమార్ ను పలువురు సిబ్బంది అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు మంచి మనిషి,మృదు స్వభావి, అంకితభావం కలిగిన అధికారి, ప్రజలకు మరియు క్రింది స్థాయి ఉద్యోగులకు నిత్యం అందుబాటులో ఉంటూ అందరి మన్ననలు పొందారు అని తెలిపారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ నాకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు నిర్మిస్తే వీధిన పడతాం : గిరిజనుల ఆందోళన

అరకులోయ, జూన్ 8, మేజర్‌న్యూస్: పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పేరుతో కొత్తగా అనంతగిరి మండల కేంద్రం నుంచి తాడిగుడ జలపాతం వరకు రహదారి నిర్మాణం చేపడితే వీధిన పడతామని గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రమైన అనంతగిరిలో గల వైయస్సార్ విగ్రహం నుంచి పెద్దూరు పోతురాజు స్వామి గుడి వరకు నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టవద్దని గిరిజన ప్రజా ప్రతినిధులు, అనంతగిరి గ్రామ గిరిజనులు పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ను కోరారు. పాడేరు ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో ప్రాజెక్టు అధికారిను శుక్రవారం కలిసిన ఆదివాసులు రహదారి నిర్మాణ ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజా పతినిధులు, అనంతగిరి గ్రామ గిరిజనులు ఓ ప్రకటనను విలేకరులకు విడుదల చేశారు. పర్యాటకుల సౌకర్యార్థం టూరిజంశాఖ నిధులతో అనంతగిరి నుంచి తాడిగూడ జలపాతం వరకు రహదారిని నిర్మిస్తే శాశ్వతంగా నివాస గృహాలు కోల్పోతామని గిరిజనులు ప్రకటనలో పేర్కొన్నారు. పంచాయతీ రహదారిని విస్తరించి ఆ తర్వాత ఆ రహదారిని అభివృద్ధి చేసేందుకు ఇటీవల కాలంలో అధికార యంత్రాంగం సర్వే చేపట్టిందని, దీంతో విషయాన్ని తెలుసుకొని తామంతా మేల్కొని కొత్త రహదారి నిర్మాణ యత్నాలను విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నూతన రహదారి నిర్మాణంపై మా గోడు వినిపించుకోకుండా ముందుకు సాగితే అనేకమంది పేద గిరిజనులు గృహాలు కోల్పోయే ప్రమాదం లేకపోలేదని వారు ఆప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. పీసా చట్టం ప్రకారం గ్రామసభ తీర్మానం లేకుండా అనంతగిరి గ్రామ గిరిజనులు ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మాజీ ఎంపీటీసీ మొష్యా.జోగులు, అనంతగిరి పంచాయతీ మాజీ సర్పంచ్ దండు సేన.రమణమ్మ, భారత ఆదివాసి పార్టీ ప్రతినిధి డాక్టర్ పి.రామకృష్ణ, గిరిజన నాయకులు, గ్రామ పెద్దలు ప్రధాని సొమర, మహదేవ్, గంగరాజు, కించాయి.



రామకృష్ణ, మధు, రామ్ నాయుడు, ప్రధాని.రామకృష్ణ, సిరిగాం.గురునాథ్, ధనేశ్వర రావు, రామ్మూర్తి,డొంబు, అప్పన్న, శ్యామ్ మాస్టర్, గిరిజన యువకులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాలలో
# అరకులోయ విద్యార్థినీల ప్రతిభ

**అరకులోయ, జూన్ 8, మేజర్‌న్యూస్:** విశాఖ మహానగరం ఆంధ్ర విశ్వవిద్యాలయం విడుదల చేసిన డిగ్రీ ఫలితాలలో అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. బీకాం కంప్యూటర్ అప్లికేషన్ కోర్సులో చిప్పాడ.జ్యోతి, బీకాం జనరల్ కోర్సులో రేగం. ప్రవీణ ప్రథమ స్థానాలను గెలుచుకున్నారు. డిగ్రీ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను గెలుచుకున్న విద్యార్థినీలను స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు, అధ్యాపకులు ఎస్.అన్నపూర్ణ, జి.సంధ్య, బోధన,బోధనేతర సిబ్బంది అభినందించారు.

# బుచ్చయ్యపేట కానిస్టేబుల్‌కు ప్రశంసా పత్రం



**బుచ్చయ్యపేట, జూన్ 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న బుచ్చయ్యపేట పోలీస్ కానిస్టేబుల్ జి.వెంకట్రావు ఎలక్షన్ సమయంలో బుచ్చయ్య పేట మండల పరిధి లో ఉన్న ప్రాంతాలలో ఎటువంటి గొడవలు లేకుండా విధులు నిర్వహించి ఎలక్షన్ సజావుగా సాగేందుకు తన వంతు ప్రతిభ కనబరిచినందుకు అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి మురళి కృష్ణ చేతుల మీదుగా అవార్డ్ అందుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వెంకట్రావు ని పలువురు పోలీసు అధికారులు అభినందించారు.

## తంగుడుబిల్లిలో పలువురికి
# కంది చంద్రశేఖర్ పరామర్శ



**నెల్లిమర్ల, జూన్ 8, మేజర్‌న్యూస్:** తంగుడుబిల్లిలో పలువురిని టిడిపి నియోజక వర్గం సీనియర్ నాయకులు, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్ర శేఖర్ రావు పరామర్శించారు. శనివారం ఆయన తంగుడుబిల్లి ఎంపిటిసి చందక చిన్నం నాయుడు తండ్రి రాజన్న ఇటీవల మృతి చెందడంతో కుటుంబాన్ని, మాజీ సర్పంచ్ కురుమి నేని వెంకటరమణ సతీ మణి మహాలక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో వారి కుటుంబాన్ని కంది చంద్ర శేఖర్ రావు పరామర్శించారు. ఈ పరామర్శ లో ఆయన తో బాటు టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, నాయకులు పసుపులేటి గోపి తదితరులు ఉన్నారు.

## రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటు
### మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



**బుచ్చయ్యపేట, జూన్ 08, మేజర్‌న్యూస్:** ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి యావత్ పత్రికా రంగానికి తీరని లోటని, చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పేర్కొన్నారు. ఆయన ఆకస్మిక మరణం పట్ల ఒక ప్రకటనలో తీవ్ర ద్రిగ్భాంతిని వ్యక్తం చేశారు. తెలుగు దిన పత్రికను తెలుగువారి లోగిళ్ళకు చేర్చిన ఘనత రామోజీరావు కే దక్కిందన్నారు. పత్రికా రంగంలో ఆయన చేయని ప్రయోగాలు లేవని, పాత్రికేయ రంగంలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తే ఎంతటి ఉన్నత స్థానానికి చేరుకోవచ్చునని, రామోజీ జీవితాన్ని చూసి నేర్చుకోవచ్చునని తెలిపారు.

# ఎర్రన్న విగ్రహానికి పాలాభిషేకం



**సంతబొమ్మాళి, జూన్ 8, మేజర్‌న్యూస్:** సంతబొమ్మాళి మండలం పరిధిలో ని పలు గ్రామాలలో దివంగత కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు ముసుగులు తొలగించి తెదేపా నాయకులు శనివారం పాలాభిషేకం చేశారు. రాష్ట్రం లో ఎన్నికల కోడ్ అమలు లో ఉన్న నేపథ్యంలో నాయకులు విగ్రహాలు కు ముసుగులు వేసి ఉంచారు. ఈ మేరకు పాత మేఘవరం, బోరుభద్ర, శ్రీ కృష్ణ పురం తదిత ర గ్రామాలలో కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు ముసుగులు తొలగించి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ చిదపన ధర్మాజున రెడ్డి, మాజీ సర్పంచ్ లు దుపా న కృష్ణారావు, పరపటి రాజశేఖర్ రెడ్డి, వంకా సోమేశ్వరావు, ముద్దపు రమణ మూర్తి, తెదేపా నాయకులు, కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# వచ్చే నెల లబ్ధిదారుడికి రూ.15 వేలు

**వంగర, జూన్ 8, మేజర్‌న్యూస్:** కూటమి అధికారంలోకి రావడంతో దివ్యాంగుల్లో జోష్ నెల కొంది.ఇప్పటివరకూ వికలాంగులకు నెలకు రూ.3వేలు మాత్రమే పెన్షన్ అందుకుంటున్నారు. వచ్చే నెల నుంచి కొత్త ప్రభుత్వం రూ.6 వేలు వరకూ అందనున్నాయి.నెలకు రూ.6 వేలు పింఛన్ అమలు కానుంది.వచ్చే నెలలో లబ్ధిదారుడికి రూ.15 వేలు వంతున ప్రభుత్వం ఇచ్చే అవకాశంఉంది. జిల్లాలో వేల మంది లబ్ధిదారుల ఎదురుచూపు చూస్తున్నారు. ఎన్నికల హామీలో భాగంగా జూలైలో ఒక్కొక్క లబ్ధిదారుడికి పెండింగ్ బకాయితో కలిపి రూ.15వేలు పెన్షన్ అందించ వలసి ఉంది. దీనికోసం జిల్లాలోని దివ్యాంగులు ఎదురుచూస్తున్నారు. గత ఎన్నికల్లో భాగంగా టీడీపీతో పాటు వైసీపీ అధికారంలోకి వస్తే రూ.3వేలు పింఛన్ ఇస్తామన్నారు. ఈ హామీ మేరకు జులై నెలకు పించనర్లకు ఏడు వేల రూపాయలు వంతున, వికలాంగుల కు 15 వేల రూపాయలు వంతున ప్రభుత్వం అందించ నుంది. జిల్లాలో ఒక్క దివ్యాంగులకు రూ.56.76 కోట్ల రూపాయలు వరకూ ప్రభుత్వం వికలాంగులకు అందించ వలసి ఉంటుంది. అదేవిధంగా తతిమా.పించిను లు కు జులై నెలకు 244908 లక్షల మంది పించనర్లకు 171.43 కోట్ల రూపాయలు వరకూ 6/8, 19:59 లక్షల మంది పించనర్లకు 171.43 కోట్ల రూపాయలు వరకూ చెల్లించ వలసి ఉంది.జిల్లాలో అన్ని రకాల పించనులకు జిల్లా మొత్తం పైన 228.19కోట్ల పై చిలుక వరకూ అందించవలసి ఉంటుంది. విజయనగరం జిల్లాలో అన్ని రకాల పింఛను లు 2 లక్షల 82 వేల 748 మంది ప్రతినెల పింఛను అందుకుంటున్నారు. వీరిలో వృద్ధులు 1,47, 874 మందికాగా దివ్యాంగులు 37, 840 మంది, ఇతరులు 97వేల మంది ఉన్నారు.

## యువత కు క్రీడా కిట్లు అందించిన తెదేపా నాయకుడు



**సంతబొమ్మాళి, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు విజయానికి కృషి చేసిన యువకులకు క్రీడా కిట్లు అందించారు. సంతబొమ్మాళి గ్రామపంచాయతీ పరిధిలో ని లక్ష్మి పురం గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు తంగి రమణమూర్తి స్వంత నిధులు తో ఆ గ్రామనికి చెందిన యువత కు క్రికెట్, వాలీబాల్ కిట్లు శనివారం అందించారు. దీనితో యువకులు ఇచ్చిన మాట ప్రకారం క్రీడా కిట్లు అందించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# మహిళలకు స్ఫూర్తిదాయకం ఎమ్మెల్యే గుమ్మడి సంధ్యారాణి

### -ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన అంగన్వాడీలు
### -ఏపీ అంగనవాడి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు బలగ రాధ



**సాలూరు, జూన్ 8, మేజర్‌న్యూస్:** మహిళలకు స్ఫూర్తిదాయకంగా మొట్టమొదటి సారిగా సాలూరు నియోజకవర్గానికి మహిళా ఎమ్మెల్యేగా గుమ్మడి సంధ్యారాణి గెలుపొందడం చాలా ఆనందదాయకంగా ఉందని ఏపీ అంగనవాడి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు బలగ రాధ అన్నారు. సాలూరు పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే గుమ్మడి సంధ్యారాణి నివాసం వద్ద శనివారం ఏపీ అంగన్వాడి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు ఆధ్వర్యంలో సాలూరు అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ లదరూ కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు బలగ రాధ మాట్లాడుతూ సాలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గా గుమ్మడి సంధ్యారాణి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిచి సాలూరు నియోజకవర్గం మహిళలు అందరూ గర్వపడేలా అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలబడినందుకు అంగనవాడి అక్క చెల్లెమ్మలు ఆమెకు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాలూరు ఐ సి డి ఎస్ అర్బన్ ప్రాజెక్ట్ ఏపీ అంగన్వాడీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్యామల, ఉపాధ్యక్షురాలు శరావతి, ఉప కార్యదర్శి వరలక్ష్మి, సెక్టార్ లీడర్లు సత్య సూర్య కళ, రవణమ్మ మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# హై లెవెల్ బ్రిడ్జి పనులు పరిశీలించిన కలెక్టర్



**పాచిపెంట, జూన్ 8, మేజర్‌న్యూస్:** పాచిపెంట మండలంలో కుంతాం, తుమ్మి గుడ్డి రహదారిలో నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. మెట్ట గుడ్డి మీదుగా రూ. 5.75 కోట్లుతో రహదారి నిర్మాణం జరుగుతోంది. పనుల నాణ్యత, వివిధ అంశాల్లో జరగాల్సిన పనుల వివరాలను పరిశీలించారు. కొద్ది రోజుల్లో వర్షాలు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉంటాయని, పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు రహదారి అందుబాటులోకి రావడం వలన ఇతర ప్రాంతాలతో అన్ని విధాల అనుసంధానం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి పనుల వివరాలు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడం వలన అరకుతో సహా దాదాపు 20 గ్రామాలకు అనుసంధానం లభిస్తుందని వివరించారు. బ్రిడ్జి నిర్మాణం వలన గ్రామస్తులు అరకుకు కేవలం 30 కిలో మీటర్ల దూరంలో ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రామోజీ రావు తెలుగు రాష్ట్రాలకు దేశానికి ఎన్నో సేవలు అందించారు

### ఎమ్మెల్యే గుమ్మడి సంధ్యారాణి

**పాచిపెంట, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ శ్రీ రామోజీరావు అస్తమయం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని సాలూరు ఎమ్మెల్యే గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్షర యోధుడుగా రామోజీ తెలుగు రాష్ట్రాలకు, దేశానికి ఎన్నో సేవలు అందించారు. నా చిన్నతనం నుండి ఈనాడు పేపరే చదివే వాళ్లం.. తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్రవేసిన శ్రీ రామోజీ తెలుగు ప్రజల ఆస్తి. ఆయన మరణం తెలుగు ప్రజలకే కాదు....దేశానికి కూడా తీరని లోటు. సమాజ హితం కోసం అనుక్షణం పనిచేసిన ఆయన కీర్తి అజరామరం. ఈనాడు గ్రూపు సంస్థల స్థాపనతో వేల మందికి ఉపాధి కల్పించారు. మీడియా రంగంలో శ్రీ రామోజీ గారిది ప్రత్యేకమైన శకం. ఎన్నో సవాళ్లను, సమస్యలను అధిగమించి...ఎక్కడా తలవంచ కుండా రామోజీరావు విలువలతో సంస్థలను నడిపిన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం. దశాబ్దాల తన ప్రయాణంలో అనుక్షణం ప్రజల మంచి కోసం, సమాజ హితం కోసం శ్రీ రామోజీరావు పనిచేశారు. మీడియా రంగంలో ఆయనొక శిఖరం, ఆయన ఇక లేరు అనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నాము.. రామోజీ ఫిల్మ్ సిటీ, మార్గదర్శి సంస్థ వంటి వాటి ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించారు. రామోజీరావు అస్తమయంపై వారి కుటుంబ సభ్యులకు, ఈనాడు గ్రూపు సంస్థల సిబ్బందికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.

# రామోజీరావు మృతి తెలుగు జాతికి తీరని లోటు

### తెదేపా రాష్ట్ర బిసి కార్యదర్శి బోయిన గోవిందరాజులు



**కోటబొమ్మాళి, జూన్ 8, మేజర్‌న్యూస్:** అలుపెరుగని అక్షర యోధుడు, ఈనాడు, ఈటీవీ ,రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మృతి తెలుగు జాతికి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. రామోజీరావు శనివారం ఉదయం హఠాన్న మరణం చెందడంతో కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్ లో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ ఆధ్వర్యంలో మండల నాయకులు కార్యకర్తలు సమక్షంలో కన్నీటి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటు అని, ఆయన ఒక దిక్సూచి అని, ఆయన ఒక మార్గదర్శి అని ఆయనకు ఆయనే సాటి అని కొనియాడరు. అంతేకాకుండా ఆయన వాణిజ్య వ్యాపార, సినీ, రాజకీయ రంగాలలో నిష్ణాతుడని అన్నారు. అరే ముఖ్యంగా తెలుగుదేశానికి తీరని లోటు అని అన్నారు. ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని అంతేకాకుండా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు.

# తెలుగు ప్రజల ఆస్థి ఈనాడు రామోజీరావు

### అక్షర యోధునికి అశ్రు నివాళులు



**వంగర, జూన్ 8, మేజర్‌న్యూస్:** ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు తెలుగు రాష్ట్రాలకు దేశానికి ఎన్నో సేవలు అందించారని వంగర మాజీ ఎం పి పి సభ్యులు బొత్స వాసుదేవరావు నాయుడు, మాజీ ఏ ఎం సీ చైర్మెన్ పైల వెంకట రమణ, రాజాం నియోజక వర్గ టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షురాలుఅన్నారు. శనివారం నాడు వీరు రామోజీరావు చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. అనంతరం సందర్భంగా మాట్లాడుతూ తెలుగువారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్రవేసిన వ్యక్తి రామోజీరావు అన్నారు. రామోజీరావు తెలుగు ప్రజల ఆస్తి అని ఆయన మరణం తెలుగు ప్రజలకే కాదు దేశానికి తీరనిలోటని, సమాజ హితం కోసం అనుక్షణం పనిచేసిన ఆయన కీర్తి అజరామరం అని అన్నారు. ఈనాడు గ్రూప్ సంస్థల స్థాపనతో వేల మందికి ఉపాది కల్పించారని,ఎన్నో కార్యక్రమాల ద్వారా ప్రతిభావంతులను వెలికి తీశారని, రైతన్నలకు అన్నదాత ద్వారా ఎన్నో మెలుకువలు నేర్పించారన్నారు. మాతృభాష పరిరక్షణకు విశేషమైన కృషి చేశారని అన్నారు. మీడియా రంగంలో రామోజీ రావు ప్రత్యేక శకమని, ఎన్నో సవాళ్లను సమస్యలను అధిగమించి ఎక్కడా తలవంచకుండా విలువలతో సంస్థలను నడిపిన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమనిఅన్నారు.తెలుగు వారందరికీ గర్వకారణమైన రామోజీరావు లేని లోటు పూడ్చలేనిదని ఆయన ఆత్మకు శాంతి కలగాలని అన్నారు.

## సెంచూరియన్ విద్యార్థి చైతన్యకు
# రూ.50 లక్షల ప్యాకేజీకి ఎంపిక



**నెల్లిమర్ల, జూన్ 8, మేజర్‌న్యూస్:** సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో బిటెక్ పూర్తి చేసిన కుసుమంచి చైతన్యకు నెదర్లాండ్స్ కు చెందిన ప్లాంక్ నెట్ వర్క్ సంస్థలో రూ.50 లక్షల ప్యాకేజీకి ఎంపిక కావడం పట్ల శనివారం ఆయనను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మహంతి మాట్లాడుతూ కష్టపడి చదివిన వారికి మంచి ఫలాలు అందుతాయనడానికి చైతన్య ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన విద్యార్థులు ఆ స్థాయికి చేరుకోవాలన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో నైపుణ్యాలను పెంచుకోవడానికి సెంచూరియన్ ఒక మంచి వేదిక అన్నారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ తాను ఒక సాధారణ కుటుంబంలో జన్మించానని ఈ స్థాయికి ఎదుగుతానని ఊహించలేదన్నారు. తన హైస్కూల్ విద్యాభ్యాసం అంతా విజయనగరంలో కొనసాగిందన్నారు. తనకు నెదర్లాండ్స్ లోని ప్లాంక్ నెట్ వర్క్ సంస్థ ఏడాదికి రూ.50 లక్షలకు తనను ఎంపిక చేయడం పట్ల తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. దాంతోపాటు ఫ్లిప్ కార్ట్ లో రూ.32 లక్షలకు ఎంపికయ్యానన్నారు. ఐఐటి చదివిన విద్యార్థుల కంటే మెరుగ్గా తాను పోటీ ఇవ్వగలిగానన్నారు. సెంచూరియన్ లో విద్యార్థులు కాలాన్ని వృథా చేయకుండా తమ నైపుణ్యాలను పెంచుకోగలిగితే మంచి ఉపాధి అవకాశాలు పొందుతారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఇక్కడ అధ్యాపక బృందం డీన్ డాక్టర్ సన్నీ డయోల్, డాక్టర్ లక్ష్మణరావు కూడా తనకు ఎంతగానో ప్రోత్సహించారని గుర్తుచేసుకున్నారు.

## ఈనాడు దినపత్రిక అదినేత
# రామోజీరావుకి నివాళి



**వంగర, మే 9, మేజర్‌న్యూస్:** అరసాడలో టీడీపి నాయుకులు రాజాం నియోజకవర్గం బిసి మహిళా అధ్యక్షురాలు లచ్చుబుక్త ధనలక్ష్మీ లచ్చభుక్త కృష్ణమూర్తి ఈనాడు దినపత్రిక అధినేత రామోజీరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

## బుచ్చయ్యపేటలో గాడి పరసయ్య జ్ఞాపకార్థంతో
# బ్లడ్ డొనేషన్ చేసిన యువకులు





**బుచ్చయ్యపేట, జూన్ 8, మేజర్‌న్యూస్:** బుచ్చయ్యపేట గ్రామానికి చెందిన గాడి పరిసయ్య అనే వ్యక్తి గత నెల 16వ తారీకున పాడేరు వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన పెద్ద కార్యక్రమం శనివారం తన స్వగృహం లో జరిగింది. స్థానిక మాజీ సర్పంచ్ సుంకర సత్యారావు గాంధీ నివాళులర్పించా రు. అలాగే ఆయనకు నివాళులర్పించేందుకు మండలంలో ఉన్న ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. అనంతరం బుచ్చయ్యపేట జడ్పిటిసి దొండా రాంబాబు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాడి పరిసయ్య జ్ఞాపకార్థం కోసం గ్రామంలో యువకులందరూ అమ్మ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న యువకులందరూ పాల్గొని బ్లడ్ డొనేషన్ ఇచ్చారు.

## ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజుకు
## శుభాకాంక్షలు తెలిపిన మీసేవ నిర్వాహకులు



**బుచ్చయ్యపేట, జూన్ 8, మేజర్‌న్యూస్:** చోడవరం నియోజకవర్గంలో ఉన్న మీసేవ నిర్వాహకులు శనివారం నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మీసేవ సర్వీసులను మళ్లీ పునరుద్ధరించాలని ఎమ్మెల్యే అని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

## చోడవరం ఎమ్మెల్యేగా గెలిచినందుకు
## కాలినడకన తిరుపతి మెట్లు ఎక్కిన యువకులు



**బుచ్చయ్యపేట, జూన్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో రాజాం గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు వల్లి ఆధ్వర్యంలో పలువురు యువకులు శనివారం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానం అలిపిరి మెట్లు ద్వారా కాలినడకన వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. చోడవరం ఎమ్మెల్యే గా కేఎస్ఎన్ఎస్ రాజు ఎన్నికలలో గెలిస్తే తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామినీ దర్శించుకుంటాము అని ముందుగా మొక్కుకున్న ముక్కుని తీర్చుకు న్నారు. ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు బ్యానర్ పట్టుకొని కాలినడకన వెళ్లారు.